

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 25, జనవరి 2025 | 16 పేజీలు


## బాలికా విద్యతోనే సమాజాభివృద్ధి




16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

# 26 కు సంక్షేమ పథకాలు

# అమలు నమ్మకమేనా..






వివరాలు 2వ పేజీలో

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ఈనెల 26 నుండి ప్రారంభం కానున్నాయి. వీటిలో ముఖ్యంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు ఉన్నాయి. ఈ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈనెల 21న ఉదయం 10 గంటలకు రాష్ట్రంలోని అన్ని స్థానిక పంచాయతీ కార్యాలయాలలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా పథకం వివరాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూలీలకు సంబంధించిన వివరాలు, రేషన్ కార్డుల ఎంపిక విధానం, ఇందిరమ్మ ఇళ్ల అర్హుల వివరాలను ..

**సన్నగిల్లుతున్న నమ్మకం...**

**ఇప్పటికీ 3 సార్లు ఇదే తంతు...**

**రోజు గ్రామ,వార్డు సభల్లో లొల్లి లొల్లి...**

## మంత్రులకు గజమాలతో స్వాగతం పలికిన మల్లంపల్లి ప్రజలు



16లో..

**మల్లం పల్లి మండల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మండలం ఆవిర్భవించింది**

**గత ప్రభుత్వం 10 యేండ్లు గా కాగితాల కే పరిమితం అయింది**

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది**

**ముఖ్య అతిథిలుగా హాజరైన మంత్రులు సీతక్క కొండా సురేఖ, ఎంపీ బలరాం నాయక్ లు**

**ములుగు,ప్రభాతవార్త :** 10 యేండ్ల మల్లంపల్లి ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని నాకు నిజంగా చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మల్లం పెల్లి మండల కార్యాలయం ప్రారంభించిన అనంతరం ర్యాలీగా మండల ప్రజలు ఏర్పాటు చేసిన మల్లం పల్లి మండల ఆవిర్భావ కృతజ్ఞత సభకు హాజరైన..

## నిధులకై ఎదురుచూపులు



2 లో..

**ఎమ్మార్సీల నిర్వహణ మహా భారం**

**విద్యా సంవత్సరం ప్రారంభం నాటి నుండి మంజూరు కానీ నిధులు**

**సొంత డబ్బులతో నే కార్యకలాపాలు నిర్వహిస్తున్న వైనం**

**ఇబ్బందులు పడుతున్న, నిర్వాహకులు**

**నర్సంపేట ప్రభాత వార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్షరాస్యత నిర్మూలించాలని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యారంగా అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి నప్పటికీ మండల విద్యా వనరుల కేంద్రాలకు నిధులు సమకూర్చకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి ఆనేక చర్యలు తీసుకుంటుంది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు మౌలిక వసతులు ఏర్పాటు నూతన గదుల నిర్మాణాలు పకడ్బందీగా మధ్యాహ్నం భోజనం తదితర పలు పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి అమలు చేస్తుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగిస్తున్నారు. మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద నిధులు మంజూరు చేసి సౌకర్యాలను కల్పిస్తున్నారు. మధ్యాహ్న భోజనము అమలు చేస్తున్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంపుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. మరెన్నో పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం మండల రిసోర్స్ కేంద్రాల నిర్వహణకు నిధులు మాత్రం మంజూరు చేయడం లేదు.



# 26 కు సంక్షేమ పథకాలు అమలు నమ్మకమేనా..

మొదటిపేజీ తరువాయి

ఒక్కొక్కటిగా స్పష్టంగా తెలియజేయాలి. 26 కు సంక్షేమ పథకాలు అమలు నమ్మకమేనా అని ఒక్కొకరిలో సన్నగిల్లు తున్న నమ్మకం. ఇప్పటికీ 3 సార్లు ఇదే తంతు లబ్ధిదారుల ఎంపిక అంటూ సాగదీయడం పలు అనుమానాలకు తావిస్తుంది.

**అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు**

గ్రామసభలో ప్రకటించిన పథకాల వివరాలు విన్న తర్వాత, గ్రామ ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పథకాలు కేవలం కొంతమందికి మాత్రమే అందజేసి, చాలా మంది అసలైన అర్హులను పక్కనబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని, గ్రామంలో చాలా మంది ఇళ్లులేక అవస్థలు పడుతున్నారని ప్రజలు నిలదీస్తున్నారు.

**గ్రామ సభల వద్ద నిరసనలు**

పలుచోట్ల గ్రామసభలు రసాభాసగా మారాయి. అధికారులు, పోలీసులు కల్పించుకుని గ్రామస్తులకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. పలుచోట్ల గ్రామసభలను గ్రామస్తులు బహిష్కరిస్తున్నారు. జాబితాల్లో పేర్లు ఉన్న వారు ఆనందం వ్యక్తం చేస్తుంటే...పేర్లు రాని వాళ్లు అధికారులపై ఫైర్ అవుతున్నారు. అర్హులను పక్కన పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. అర్హులందరికీ పథకాలు వస్తాయని, పేర్లు రానివాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గ్రామసభలు చూస్తుంటే ఇది ముమ్మాటికీ ప్రజావ్యతిరేక పాలన అంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు.

**గ్రామసభల్లోని దరఖాస్తులు ..**

ప్రభుత్వం ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలకు గ్రామసభల్లోని పెద్ద ఎత్తున జనం దరఖాసులు చేసుకుంటున్నారు. తమకు గ్యారెంటీ స్కీములు వస్తాయో ? రావో? అన్న అనుమానంతో ప్రజలు ఆధార్ కార్డులు జిరాక్స్ పేపర్లతోపాటు రేషన్ కార్డులు ఇతర వాటికోసం భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. కాగా గ్రామసభల్లో దరఖాస్తులు చేస్తున్నప్పటికీ అవి పరిగణలోకి తీసుకుంటారా? లేదా? అనేది అనుమానంగా మారింది. మరోవైపు ఈ పథకాలాన్నీ ఈనెల 26 నుం చి అమలు చేస్తామని చెబుతుండడంతో రెండు రోజుల్లోనే అర్హులైన వారికి ఈ పథకాలు అందజేస్తారా? లేదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. మరోవైపు ఎమ్మెల్యేలు అర్హులకే కేటాయిస్తామని చెబుతున్నప్పటికీ పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. మొత్తంపైన ప్రభుత్వం చేపట్టిన గ్యారెంటీ స్కీములకు గ్యా రెంటీ లేకుండా పోయిందని జనం పెదవి విరుస్తున్నారు.

సభలన్నీ పోలీసుల పహారా మధ్యనే కొనసాగుతున్నాయి. ఇక మంత్రులు ఎమ్మెల్యేలు గ్రామాల్లోకి వెళ్లాలంటే పోలీసుల భద్రత లేనిది వెళ్లడం లేదు. సమస్యాత్మక గ్రామాల్లో కూడా పోలీసుల బందోబస్తుతో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల ఘర్షణలు పడుతుండగా మరికొన్ని చోట్ల అధికారులను తిట్టినంత పనిచేస్తున్నారు.

# 27న జరిగే జర్నలిజం పరీక్ష వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :**

యుజీసీ- ఎన్ఇటీ పరీక్ష దృష్ట్యా ఈనెల27వ తేదిన జరుగవలసిన కాకతీయ విశ్వవిద్యాలయ ఎంఎ (జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్) మూడవ సెమిస్టర్ - రెండవ పేపర్ వాయిదా పడినట్లు, ఇదే పరీక్ష ఫిబ్రవరి 5వ తేదీ (బుధవారం) జరుగుతుందని, మిగితా పరీక్షలు యధావిధిగా షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు.

**- ఎంసీఏ మూడవ సెమిస్టర్ పరీక్షల పరిశీలన..:**

కాకతీయ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లోని కంప్యూటర్ సైన్సు డిపార్టుమెంటులో శుక్రవారం నుంచి ప్రారంభమైన ఎం.సి.ఎ. మూడవ సెమిస్టర్ పరీక్షా తీరుతెన్నులను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల పర్యవేక్షించారు. అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆసిం ఇక్బాల్, విభాగ అధిపతి డాక్టర్ బి.రమ వీరితో ఉన్నారు, పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు వెల్లడించారు.

# జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం




**జనగామ, జనవరి 24 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనగామ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఏల బాలకృష్ణ , జనగామ కెమిస్ట్ జిల్లా అధ్యక్షులు మెరుగు దేవరాజు, జనరల్ సెక్రటరీ యాంశని కృష్ణ, ట్రెజరర్ దోర్నాల వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, జిల్లా ఐఎంఏ డాక్టర్ జె బాలాజీ, మెడికల్ ఆఫీసర్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కరుణాకర్ రాజు, డాక్టర్ సుగుణాకర్‌రాజు, లింగాలగణపురం మండలఅధ్యక్షులు చిటకులఅశోక్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిధులకై ఎదురుచూపులు

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో ఆయా మండల విద్యాశాఖ అధికారులకు నిర్వహణ భారంగా తయారైంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నిధులు మంజూరు చేయలేదు. ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడంతో మండల విద్యాశాఖ అధికారులకు, పనిచేస్తున్న సిబ్బందికి ఏమీ పాలు పోని పరిస్థితి నెలకొంది. గత డిసెంబర్ మాసంలో 20 రోజులకు పైగా సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన సంగతి తెలిసిందే. సర్వీసు క్రమబద్ధీకరించాలని, వేతనాలను పెంచాలని తదితర డిమాండ్లతో ఆందోళన చేపట్టగా ప్రభుత్వము స్పందించి ఉద్యోగుల నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆ తర్వాత కూడా మండలాల విద్యా వనరుల కేంద్రాలకు మాత్రం నిర్వహణలో భాగంగా నిధులు నేటికీ మంజూరు చేయలేదు. మండల స్థాయిలో మండల విద్యా వనరుల కేంద్రం పాఠశాలలకు సంబంధించి సమాచారాన్ని సేకరించడంలో ప్రధాన భూమిక వహిస్తుంది. జిల్లా విద్యాశాఖ అధికారులకు అడిగిన నివేదికలు అందాలంటే మండల స్థాయిలో విద్యా వనరుల కేంద్రం నుండి పంపాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో నిర్వహణ నిధులు మంజూరు కాకపోవడం ఇబ్బందిగా మారిందని తిప్పలు తప్పడం లేదని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఒక్కొక్క మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ తో పాటు ఇద్దరు ఆపరేటర్లు ఉద్యోగులు పనిచేస్తారు. గత కొంతకాలంగా మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో రెండు నెలల క్రితం ఎంఈఓ లను కూడా భర్తీ చేశారు. ప్రస్తుతం ఎంఈఓ లే సొంత డబ్బులు వెచ్చించి ఎం ఆర్ సి కేంద్రాలను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఏడు మాసాలుగా నిర్వహణకు నిధులు విడుదల కావడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 51ఎంఆర్సీలు ఉన్నాయి. నూతన మండలాలు ఏర్పాటు అయినాయి, మండలంలో ఎమ్మార్సీ భవనాలు ఏర్పాటు చేయలేదు

కాగా జిల్లాలో 51 ఎం ఆర్ సి కేంద్రాలు ఉండగాస్వంత భవనాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 1010 గ్రామపంచాయతీలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరుతెన్నులను పాఠశాలలకు సంబంధించిన నివేదికలను ఎంఈవో లే పంపాల్సి ఉంటుంది. ఇటు జిల్లా విద్యాశాఖ అధికారికి అటు ఉన్నత అధికారులకు నివేదికలను పంపుతారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 51. మండల విద్యాశాఖ వనరుల కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి 1010 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు సంబంధించి నివేదికలను ఆయా మండల విద్యాశాఖ అధికారులు పంపాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏడు మాసాలుగా నిధులు రాక నిరుత్సాహం చెందుతున్నారు. సంవత్సరానికి ఒక్కొక్క ఎంఆర్సికి నిర్వహణ నిమిత్తం 74000 వేల రూపాయల ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తుంది. ఈ విద్యా సంవత్సరం మాత్రం రూపాయి కూడా విడుదల చేయలేదు. తాగునీటి సౌకర్యం మరుగుదొడ్ల క్లీనింగ్ విద్యుత్ బిల్లులు ఇంటర్నెట్ చార్జీలు ఫర్నిచర్ మరమ్మతులు సమావేశాల నిర్వహణకు కావలసిన ఖర్చులకు సంబంధించి నిధులు ప్రభుత్వము విడుదల చేయాలి. ఎంతకాలం చేతి నుంచి ఖర్చు చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇబ్బందులను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం వద్ద బడ్జెట్ లేక నిధులు మంజూరు కావడం లేదు. మండల విద్యా వనరుల కేంద్రం నిర్వాహకుల ఇబ్బందులను గుర్తించి వెంటనే నిర్వహణ నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.

# మంత్రులకు గజమాలతో స్వాగతం పలికిన మల్లంపల్లి ప్రజలు













మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మరియు ఫారెస్ట్ మరియు దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ఎంపీ బలరాం నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికలు రాగానే ఓట్ల కోసం మల్లం పల్లి మండలం చేస్తామని అనడం ఓట్లు కాగానే మరిచిపోయేది ఇట్ల 10 యేండ్లు గా మల్లం పెల్లి ప్రజలను మోసం చేస్తూ వచ్చారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయములో టిపిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సందర్భంగా మల్లం పెల్లి కి వచ్చిన రోజు మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన 8 నెలలకే మల్లం పల్లి నీ మండలం చేసినం. ఈ రోజు ప్రారంభించుకున్నాం. మాట ఇస్తే తప్పని పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అనడానికి నిదర్శనం మల్లం పల్లి మండల ఏర్పాటు నూతన మండలానికి కావలసిన నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తామని శాశ్వత భవనాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ నూతన మల్లం పెల్లి మండల ప్రారంభానికి రావడం సంతోషంగా ఉందని మీకు మా శాఖ ద్వారా కూడా నిధులు ఇచ్చి మండల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మరియు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కూచన రవళి రెడ్డి, తో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల సాధన సమితి జేఏసీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# విద్యా సంస్థలలో ప్రార్థన సమయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని పొందుపరచాలి

## డి.ఎస్.పి నాయకులు

## చిట్యాల శ్రీనివాస్



*కాటారం, జనవరి 24, ప్రభాతవార్త*

ధర్మసమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు లక్ష ఉత్తరాల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉత్తరం రాయడం జరిగిందని తెలిపారు.జనవరి 26న జాతీయ జెండా ఆవిష్కరణలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర వ్యాప్తంగా... అంబేద్కర్ చిత్రపటం, భారత రాజ్యాంగ పుస్తకం (చిత్రపటం)ని మరియు, ప్రతిరోజు విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థన స్థానంలో "భారత రాజ్యాంగ" పీఠిక ను ప్రతిజ్ఞ గా, చదివించాలని, ప్రభుత్వం జీవో విడుదల చేయాలని తెలిపారు. ఉదయం కాటారం పోస్ట్ ఆఫీస్ లో 300 ఉత్తరాలు పోస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మంథని నియోజక వర్గ నాయకులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే చిట్యాల శ్రీనివాస్ , కాటారం మండల అధ్యక్షులు కోరాల్ల శ్యామ్ , ఉపాధ్యక్షులు పంగ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి మంతెన రవీందర్,ఘుడిదపల్లి గ్రామ అధ్యక్షుడు లింగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్‌ల డిమాండ్లను నెరవేర్చాలి

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార

## ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

*గణపురం జనవరి 24 ప్రభాతవార్త*



ఆర్టిజన్ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం నెరవేర్చాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ ప్రాజెక్టులో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపిపి జేఏసీ చైర్మన్ కన్వీనర్లు అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బిజెపి ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి లు సంఘీభావం తెలిపారు. అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ వీరి న్యాయమైన డిమాండ్ల నుఈ రాష్ట్ర ప్రభుత్వం జెన్ కో యజమాన్యం వెంటనే అమలు చేయాలని ఆర్టిజన్ల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు నాయకులు పూర్ణచందర్, నరేందర్, రమేష్ సాయి, రాజశేఖర్ కృష్ణారెడ్డి, శివ,వేణు రాజు, రాకేష్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన

*మహబూబాబాద్ రూరల్,జనవరి24,ప్రభాతవార్త:*



ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పిల్లల పార్కులో క్రియేటివిటీ క్లబ్‌లో భాగంగా ఎంపికైన వివిధ గ్రామాల పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రథమ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి, క్రియేటివిటీ క్లబ్ మెంబర్ మల్లయ్య, ఎన్విరాన్మెంట్ సభ్యురాలు మల్లేశ్వరి, అటవీశాఖ అధికారి సురేష్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. రెండవ రోజు అనంతరం గ్రామంలో పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దీప్తిసింగ్, సంతోష్ పకల్వార్‌లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

*కురవి,జనవరి24,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని తెలంగాణ గిరిజన సంఘం నాయకులు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సంబంధిత వినతిపత్రాన్ని తహశీల్దారు సునిల్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పి గతంల ప్రజాపాలన ధరకాస్తులు స్వీకరించారని ఇప్పుడు కొంతమంది పేర్లతో అర్హుల జాబితా విడుదల చేసి రాని వారు మరల ధరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారని నిజమైన లబ్ధిదారుల ఎంపిక జరుగడంలేదన్నారు. ధరఖాస్తులతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినా క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందలేదన్నారు. ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవానాయక్, బాబులాల్‌నాయక్, స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లితండ్రులకు క్రీడా పోటీలు

*భూపాలపల్లి రూరల్, జనవరి 24, ప్రభాతవార్త:*



బిట్స్ లో ఘనంగా పేరెంట్స్ స్పోర్ట్స్ మీట్ శుక్రవారం స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో తల్లిదండ్రులకి స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వినూత్నంగా తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు అత్యధిక సంఖ్యలో గౌరవ తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు. మహిళలకు మ్యూజికల్ చైర్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, షాట్ పుట్ మరియు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. అలాగే పురుషులకు వాలీబాల్, షాట్ పుట్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, రన్నింగ్ మరియు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ మాట్లాడుతూ గౌరవ తల్లిదండ్రులకు మానసిక ఉల్లాసాన్ని మరియు ఆనందాన్ని కలిగించడానికై బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ క్రీడలు నిర్వహించామని, అత్యధిక సంఖ్యలో పాల్గొని మీ క్రీడాస్ఫూర్తిని చాటారని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆటలలో గెలుపోటములు సహజమని ఆడిన ప్రతి ఒక్కరూ గెలుపొందినట్లేనని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించి మీ క్రీడా స్ఫూర్తిని చాటుతూ మాకు సహాయ సహకారాలు అందించారని ఈ సందర్భంగా గౌరవ తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇట్టి బహుమతులను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోజు ప్రధానం చేస్తామని తెలియజేశారు. ఈ క్రీడా పోటీలలో గౌరవ తల్లిదండ్రులతో పాటు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి

*కురవి,జనవరి24,ప్రభాతవార్త:*



కురవి మండలకేంద్రంలోని ఎస్సి బాలికల హాస్టల్, ఆశ్రమ బాలికల పాఠశాల వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు కోరారు. శుక్రవారం డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎస్సి బాలికల హాస్టల్‌కు నూతన భవనం లేక విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారు ఉండే అద్దె భవనం కూడా శిథిలావస్థకు చేరుకుందన్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలకు గత బిఆర్ఎస్ హయాంలో నూతన భవనం నిర్మించి మరుగుదొడ్లు నిర్మించకుండా మధ్యలోనే ఆపివేశారని అన్నారు. బస్టాండ్‌లో కనీస మౌలిక సదుపాయాలు లేవని వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, నాయకులు వాసు, బిక్షపతి, రోహిత్, యశ్వంత్, గణేష్, వంశీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా జాబితాలో అనర్హులు

## -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్

*బయ్యారం,జనవరి24,ప్రభాతవార్త:*



మండలంలోని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలంటూ జనాలను ఊదరగొడుతూ సంక్షేమ పథకాలు వస్తాయంటూ అనర్హులను ఎంపిక చేస్తూ అధికార పర్టీ కనుసన్నల్లో జాబితా తయారు చేశారని అర్హులకు మోండిచేయి చూపుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాతా గణేష్ శుక్రవారం ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 24వరకు గ్రామ సభల్లో అధికార పార్టీ నాయకులు, అధికారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు రైతులకు పంట బోనస్ అంటూ ప్రచారం చేసుకుంటూ పథకాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు సంవత్సర కాలం పూర్తి అయినా ఏ ఒక్కటి క్షేత్రస్థాయిలో అమలు కాలేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేందుకు గ్రామసభలు నిర్వహిస్తూ అనర్హులకు లబ్ది చూకూర్చడంతో స్థానిక ప్రజలు అధికారులను నిలదీస్తున్నారన్నారు. అర్హులైన వారు మరోసారి ధరఖాస్తు చేసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారని ప్రజలు గమనించాలని తెలిపారు.

# రైతు భరోసాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ,జనవరి24,ప్రభాతవార్త:*

జనవరి1, 2025 నాటికి పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభరోసాకు ధరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, ధరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్‌లను జతచేసి రైతువేదికలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారికి ఈ నెల 30లోపు అందజేయాలని తెలిపారు. ధరఖాస్తు చేయని వారికి రైతుభరోసా వర్తించదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మరిపెడ విస్తరణ అధికారి అరవింద్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

## -కిసాన్ పరివార్ సీఈవో వివేక్

*మరిపెడ,జనవరి24,ప్రభాతవార్త:*

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కిసాన్ పరివార్ సంస్థ సిఈవో డాక్టర్ వివేక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు రూ.70వేల విలువైన 45సీలింగ్ ఫ్యాన్‌లను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. పదొవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకొని కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అక్తర్, స్కూల్ చైర్మన్ విష్ణు, కిసాన్ పరివార్ మండల ఇంచార్జ్ ఎడెల్లి వెంకన్న, కారంపూడి వెంకటేశ్వర్లు, భీమానాయక్, సీరోలు మండల ఇంచార్జ్ విష్ణునాయక్, శివవర్మనాయక్, రామ్మూర్తినాయక్, మంగీలాల్ నాయక్, సోమోజి, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఏఈ రవీందర్ ను రిలీవ్ చేయకుండా చర్యలు తీసుకోవాలి..!

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

మహాదేవపూర్, జనవరి 24, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంలో పంచాయతీరాజ్ శాఖలో ఏ ఈ రవీందర్ ఈ ప్రాంత కాంట్రాక్టర్ దగ్గర నిలువుగా దోచుకొని అడ్డగోలుగా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని పనులు చేసిన బిల్లులు చేయకుండ నిర్లక్ష్యం వహించారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ పేర్కొన్నారు ఈ క్రమంలో సుమారుగా 20 మంది కాంట్రాక్టర్లను రెండు సంవత్సరాల నుండి పనులు చేసిన బిల్లు ఇవ్వకుండా సదర్ కాంట్రాక్టర్ ని ఇబ్బంది చేస్తూ ఉన్న కాడికి దోచుకున్నారని సదర్ కాంట్రాక్టర్లు ఎమ్మార్పీఎస్ ను సైతం ఆశ్రయించి తమ పక్షాన న్యాయం జరిగే విధంగా సంఘాన్ని కోరారని తెలిపారు. రికార్డు చేయకుండా ఇబ్బంది పెడుతున్న ఏ ఈ రవీందర్ ను విచారించి కాంట్రాక్టర్లకు న్యాయం జరిగే విధంగా చూడాలని చాలామంది కాంట్రాక్టర్లు ఎంతో ఆర్థికంగా దెబ్బతిన్నారని నిర్లక్ష్యంతో విధులు నిర్వహించిన ఏ ఈ రవీంద్ర పై విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు.

## ఘనంగా కర్పూరి ఠాకూర్ 101వ జయంతి వేడుకలు

కాటారం, జనవరి 24, ప్రభాతవార్త

భారతరత్న కర్పూరి ఠాకూర్ ..నాయీ 101వ జయంతిని ఘనంగా నాయి బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో డివిజన్ నాయి బ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షులు కొయ్యల రాజయ్యనాయీ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్య అతిథులు తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ గిరి సమ్మయ్య నాయి హాజరై మాట్లాడుతూ..బీహార్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ భారతరత్న బీహార్ రాష్ట్రంలో సమాప్తి పూర్ జిల్లా పీతాంజియా గ్రామంలో ఒక నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబంలో 1924, జనవరి 24న గోకుల్ ఠాకూర్ రామ్ దులారి దేవి దంపతులకు జన్మించారు సామాజిక సమానత్వ సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారు భారత రాజకీయాల్లో ఒక నిశ్శబ్ద సేవలతో చరిత్ర నిలిచిపోయారని అన్నారు. వెనుకబడిన తరగతుల హక్కుల కోసం పోరాటం చేశారని, ఓబిసి విద్యార్థులు ఉద్యోగాలలో రిజర్వేషన్ 27 శాతానికి దేశంలోనే తొలిసారి అసెంబ్లీలో తీర్మానం చేసి రిజర్వేషన్ కల్పించారన్నారు. కర్పూరి ఠాగూర్ 1952లో ఎమ్మెల్యేగా 1967లో విద్యాశాఖ మంత్రి కూడా పనిచేశారని, 1970 71 1977 79 రెండు పర్యమాలు బీహార్ ముఖ్యమంత్రిగా పని చేశారని వారి సేవలను సామాజిక సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించారని తెలిపారు. దేశంలోనే నాయి బ్రాహ్మణులు ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు కార్పరి ఠాకూర్ కరుణానిధి తమిళనాడు సీఎం స్టాలిన్ ని ఆదర్శంగా తీసుకొని నాయి బ్రాహ్మణ హక్కుల కోసం పోరాడాలని, నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాటారం మండల ప్రధాన కార్యదర్శి కొలిపక రమేష్, టౌన్ అధ్యక్షులు కొయ్యల రమేష్, కార్యదర్శి విజయగిరి రాజయ్య, సీనియర్ నాయకులు పందిళ్ళ రాజయ్య, దడిగల శేఖర్, పోలాస మల్లేష్, పసునూటి రవీందర్, మొగిలిచర్ల రాజు, దడిగల శ్రీనివాస్, అడ్డూరి శ్రీకాంత్, చేరాల మొగిలి, పందిళ్ళ నాగరాజు, అడ్డు రి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతిపత్రం

చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త :



ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మర్లపల్లి కుమార్ మాట్లాడుతూ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పకుండా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ పుస్తకాన్ని జెండా వద్ద పెట్టాలని, భారత రాజ్యాంగ పీఠిక ని విద్యాసంస్థలలో ప్రార్థన గీతంగా చదివించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఈ మూడు అంశాలపై జీవోను జారీ చేయాలని వినతి పత్రంలో కోరినట్లు చెప్పారు. మండల ఉపాధ్యక్షుడు పుల్ల అశోక్, కార్యదర్శి మట్టివాడ కుమార్, పుల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలకు సాగునీటిని అందించాలి

### మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్

### ఎండిపోయిన చెక్ డ్యామ్ ను సందర్శించిన

### బి ఆర్ఎస్ నాయకులు

చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త :



యాసంగిలో రైతులు సాగుచేసిన పంటలకు ఎస్సారెస్పీ నీటి ద్వారా సాగునీటిని అందించాలని మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని నవాబుపేట గ్రామ శివారు చలివాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపించిందని పునరుద్ఘాటించారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసి న ఘనత సీఎం కెసిఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి రైతు సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ జలాలతో మోరంచ, చలి వాగు లోకి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకుందని చెప్పారు. ప్రస్తుత యాసంగిలో కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు సాగునీరు లేక , ఎండిపోయిన చెరువులను చూసి నివ్వెర పోతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఎస్సారెస్పీ జలాలతో మోరంచ, చలివాగులోకి నీటిని విడుదల చేసి, చెక్ డ్యాములను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు, పిట్ట సురేష్ బాబు, ఆరేపల్లి సమ్మయ్య, పెరుమాండ్ల రవీందర్, పప్పు శ్రీనివాస్, సాదా రాజు, వలబోజు నరేష్, ఈసంపల్లి రాములు, పర్లపల్లి సాంబయ్య, తిరుపతి, భద్రయ్య, శివ, కార్తీక్, రాజకుమార్, అశోక్, శ్రీనివాస్, రమణ కుమార్, చెరుపల్లి దేవేందర్, మొలుగూరి శివ, ఓర్సు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కీర్తి రెడ్డి.

చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకుడు రాయిని శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషిధర్ రెడ్డి లు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెరుమాండ్ల జగన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. వారి వెంట బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకుడు చెక్క నరసయ్య, నాయకులు వల్లాల ప్రవీణ్, జునువాల వివేక్, గోల్కొండ అజయ్, వేణు, రాజు, రాకేష్ రెడ్డి, ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామశించిన బిఆర్ఎస్ నాయకులు

చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త :



మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్యం బారిన పడి మృతిచెందిన మృతుల కుటుంబాలను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ లు శుక్రవారం పరామర్శించారు. దూత్ పల్లి గ్రామానికి చెందిన తగంప పైడయ్య, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కట్ట గాని గోపాల్, మృతిచెందగా వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ సర్పంచులు పులి వెంకట్, లక్కాకుల నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, మాజీ ఎంపీటీసీలు రా సూరి మొగిలి, పిట్ట సురేష్ బాబు, నాయకులు పెరుమాళ్ళ రవీందర్, ఐలయ్య, ప్రశాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి పథకం తో మహిళలకు టైలరింగ్ కోర్సులు

భూపాలపల్లి రూరల్ , జనవరి 24, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ క్రిస్టియన్ (మైనారిటీ) ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని పేద, నిరుద్యోగ, అర్హత మరియు శిక్షణ పొందిన క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు "ఇందిరమ్మ మహిళా శక్తి" పథకం కింద ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణా సంస్థల ద్వారా టైలరింగ్ కోర్సులు, సాధికారత మరియు సాధికారత కోసం వారి నైపుణ్యాలను అప్గ్రేడ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఉచిత గృహ కుట్టు యంత్రాలను అందజేస్తున్న ప్రత్యక్ష లబ్దిదారుల పథకాన్ని ప్రకటించింది. ఇతర వివరములకు జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## అర్హులను గుర్తించమంటే అరెస్టు చేస్తారా..?

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్

రేగొండ, జనవరి 24 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల అమలులో నిరుపేదలకు, అర్హులకు ఇయాలని అడిగినందుకు అరెస్ట్ చేస్తారా అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ అన్నారు. మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో గురువారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు లేవని బిఆర్ఎస్ నాయకులు పసుల రత్నాకర్ అధికారులను నియదీశారు. దీంతో అధికారులు సభను వాయిదా వేసి శుక్రవారం మళ్లీ గ్రామసభను నిర్వహించారు. కాగా గ్రామసభకు ముందుగానే బిఆర్ఎస్ నాయకులు పసుల రత్నాకర్, సకినాల రవీందర్ ల ను పోలీసులు అదుపులోకి తీసుకొని గ్రామసభ అనంతరం వదిలేశారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చాలని అడిగినందుకు అరెస్టు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అంకం రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు పసుల రత్నాకర్ మాట్లాడారు. పెద్దంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్లు గురువారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారని అందులో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో లేకపోవడంతో అధికారులను నిలదీశామని తెలిపారు. దీంతో తిరిగి శుక్రవారం గ్రామసభ నిర్వహించారని అన్నారు. గ్రామ సభకు రాకుండా పోలీసులు పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లారని అన్నారు. గ్రామసభ అనంతరం వదిలి పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, అధికారులు కలిసి అక్రమ అరెస్టు చేస్తే సహించేది లేదన్నారు. పథకాలాన్ని కాంగ్రెస్ నాయకులకే వర్తిస్తాయని ప్రశ్నించారు. పెద్దంపల్లి గ్రామంలో తిరిగి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇంత జాబితాలో చేర్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పై, ఎంపీడీవో పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీడీవోను అర్హులను గుర్తించాలని అడిగినందుకు నాపై అగ్రహం వ్యక్తం చేశాడని పసుల రత్నాకర్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో పై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు గోగుల చంద్రకర్ రెడ్డి, నర్రా జలేందర్, తడక శ్రీకాంత్, సకినాల రవీందర్, గుర్రం రమేష్, వజ్జీరు నివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర సర్వే సరే .... గ్రామ సభలో పేర్లేవీ ?

### లబోదిబో మంటున్న దరఖాస్తుదారులు

*( పరకాల ప్రభాతవార్త )*

ఎన్నికల ముందు వాగ్దానాలు చేసిన ప్రభుత్వం తీరు పట్ల ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవుతోంది. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. అందుకు గాను ప్రజా పాలన పేరుతో నిరుపేదలైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. తదనంతరం తొలుత దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు వాటిని పరిశీలన విచారణ చేశారు. దాని తర్వాత కుల గణన, ఆర్థిక స్థితిగతులు, రేషన్ కార్డుకు అర్హులా, నిజంగా ఇల్లు లేనివారా ? అంటూ సమగ్ర సర్వే చేశారు. తీరా మూడు రోజులుగా జరుగుతున్న గ్రామ సభల్లో చదివి వినిపిస్తున్న జాబితాలో అర్హుల పేర్లు లేకపోవడంతో లబోదిబో మంటున్నారు. పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ ఒక దరఖాస్తు ఫ్హా ఇస్తున్నారు. అంతకుముందే ప్రజా పాలనలో అన్ని రుజువు పత్రాలతో భూమి ఉన్నవారు దస్తావేజు, పట్టా నకళ్లు జత చేశారు. సంబంధించిన వారి ఖాళీ స్థలం ఫోటోలు సైతం వార్డు ఆఫీసర్లు ఫోటోలు తీసుకున్నారు. వివరాలను నమోదు చేసుకున్నారు. అయినా గ్రామ సభలో అర్హులైన వారి పేరు గల్లంతు కావడంతో హైరానా పడుతున్నారు. ఫోటోతో సహా అన్ని ఆధారాలతో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. రూ. 500 గ్యాస్, ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందిస్తున్నారు. భరోసా కోసం నిరుద్యోగ యువత, మహిళలు నిరీక్షిస్తున్నారు. ఇప్పటిదాకా రేషన్ కార్డు లేనివారు ఆశతో ఉన్నారు. కుటుంబంలోని ఒక మహిళకు రూ. 2500 కోసం ఆయా నిరుపేద కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులను పరిగణంలోకి తీసుకొని అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని కోరుతున్నారు.

## వరంగల్ వన్ డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిటి పుప్పాల శ్రీనివాస్

*జనవరి 24, ప్రభాతవార్త బాలసముద్రం :*

తేదీ 24012025 న టి జి ఎస్ ఆర్టిసి వరంగల్ 1 డిపోలో డ్రైవర్స్ డే సందర్భంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిటిసి శ్రీ పుప్పాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిటి పుప్పాల శ్రీనివాస్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, పూర్తి ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ వాడకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే, బైక్ పై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలనీ, మద్యం సేవించి వాహనం నడపరాదనీ, డ్రైవింగ్ చేయునప్పుడు వాట్సాప్ లేదా మెసేజ్‌లు చూడరాదని తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ, ప్రయాణికుల పట్ల మర్యాదా ప్రవర్తన కలిగి ఉండాలని, ఆచరణలో దాచుకోదగిన ప్రవర్తన ద్వారా టిఎస్ ఆర్టిసి గౌరవాన్ని పెంచాలని సూచించారు. డిటిసి ఈ సందర్భంగా డ్రైవర్లతో ప్రమాదరహిత డ్రైవింగ్ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్ ) కేశరాజు భాను కిరణ్, డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రమాదరహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్లను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ వేడుక ద్వారా ప్రయాణికుల భద్రతకు, నిబద్ధతతో సేవలందించే డ్రైవర్ల ప్రాధాన్యతకు టిఎస్ ఆర్టిసి కట్టుబడి ఉందని అర్థమవుతోంది.



## సజావుగా జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలు

*వేలేరు జనవరి 24 ప్రభాతవార్త.*

ప్రజా పాలనలో భాగంగా ఈరోజు ఎర్రబెల్లి గ్రామంలో ఎంపీడీవో వీరస్వామి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



లబ్ధిదారుల వివరాలతో పాటు రైతు భరోసా స్కీం నుంచి తొలగించబడిన భూమి వివరాలను పేర్కొనడం జరిగింది. వివరాలలో ఏమైనా సందేహాలు ఉన్నప్పుడు ఆ సందేహాలను నివృత్తి చేయడానికి వారు ఆసక్తితో వ్యక్తం చేశారు. ఎవరికైతే అర్హత ఉండి లబ్ధి పొందని ప్రజలు తిరిగి అర్జీ చేసుకోవాలని కోరినారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ కొందరికి అర్హత ఉన్నప్పటికీని లబ్ధి జరగకపోవడం వలన వారు నిరాశక్తి తను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వీరస్వామి, ఆర్ ఐ సురేందర్, ఎస్సై సురేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ శిల్ప మరియు గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

## ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఆరో వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలు

*హన్మకొండ బ్యూరో. జనవరి 24(ప్రభాత వార్త)*

ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 6వ, వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముందుగా విద్యార్థుల చేత వివిధరకాల క్రీడా విన్యాసాలతో పాటు క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ అంతర్జాతీయ హాకీ కోచ్ పెరుమాళ్ మధుకరన్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో దోహదము చేస్తాయని, విద్యార్థి దశ నుండి విద్యతో పాటు క్రీడలలో కూడా పాల్గొని అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.సరిత రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చేపట్టిన ప్రణాళికలు, వాటి ప్రగతి, అమలు చేస్తున్న విధానాలను గురించి తెలుపుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అలాగే హెచ్.పి. ఎస్. రామంతాపూర్ కు చెందిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. పద్మావతి మాట్లాడుతూ తల్లిదండ్రులు, విద్యార్థులను చదువుతో పాటు ఆటలు, పాటలు, సంగీత సాహిత్యాలకు ప్రోత్సహించే విధంగా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు . ఈ సందర్భంగా నిరహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ విద్యా సంవత్సరముకు క్రీడలలో రాణించిన



నలంద బృందము వారు ఛాంపియన్ షిప్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమం లో కాకతీయ యూనివర్శిటి కి చెందిన పరీక్షల విభాగాధిపతి డా: పద్మజా , రామంతా పూర్ హెచ్.పి.ఎస్ సీనియర్ స్కూల్ కో ఆర్డినేటర్ బి. దీపిక, సరితా నరసింహా రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు మహ్మద్ ఆసిఫ్ ఇక్బాల్, ఉపాద్యాయులు, తల్లి దండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.




## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి.

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెతుకు తిరుపతిరెడ్డి, గంగుల మనోహర్ రెడ్డి.

*శాయంపేట, జనవరి 24, ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని తాజా మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పులలో శుక్రవారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు అందరికీ హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం కొందరికే పథకాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా మేకల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా మామిడి శంకర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, మారేపల్లి మోహన్, మొహీనుద్దిన్, మారపల్లి నందం, అరికిల్ల ప్రసాద్, శ్రీను, తిరుపతి పాల్గొన్నారు.



## ప్రజల కోసం నన్ను ఎలా తిట్టిన సహిస్తాను. ప్రజలకు అన్యాయం చేస్తే సహించను.

*( పరకాల ప్రభాత వార్త )*

నన్ను బచ్చాగాడని అంటున్నారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, తాజా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి సవాల్ అన్నారు. పరకాల పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధర్మారెడ్డి మాట్లాడుతూ... ప్రజల కోసం నన్ను ఎలా తిట్టిన సహిస్తాను. ప్రజలకు అన్యాయం చేస్తే సహించను. పరకాలలో నీ మార్కు ఏంటనీ ప్రశ్నించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల నుంచి తాను, నాయకులు కానీ పైసా తీసుకోలేదన్నారు. కాగా ఇండ్ల కోసం,రేషన్ కార్డుల కోసం, కళ్యాణ లక్ష్మి పథకాల కోసం డబ్బులు అడుగుతున్నారని ఆరోపించారు. ఇప్పటికీ ఆపకపోతే ఆధారాలను ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు అందజేస్తామని హెచ్చరించారు. అలాగే ఆరోగ్యారెంటీల పేర పథకాలు తూ తూ మంత్రంగా కొనసాగిస్తూ మిగతా హామీలు మరిచారన్నారు. పెండింగ్ లో ఉన్న సర్పంచుల బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో ఎమ్మెల్యే ఎన్ని బిల్లులు తెచ్చాడో చెప్పాలన్నారు. గతంలో అభివృద్ధి పనులను నిలిపి వేయించాడని ఆరోపించారు. అలాగే వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను ఆపి వేయించాడని తెలిపారు. చెక్ డ్యాం నిధులురూ. 5 కోట్లు నిలిపివేశాడన్నారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజా పాలన పేరా ఇంటింటికి తిరిగి 76 ప్రశ్నలతో సర్వే చేసి, గ్రామ సభల్లో పెరురాని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకోమని అనడంతో ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. ఎవరికెన్ని ఆస్తులు ఉన్నాయో లెక్కలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎందుకు దరఖాస్తులు చేసుకోమంటున్నారో కాలయాపన కోసమా? తమ పార్టీ గ్రామాల్లో తిరిగితే ప్రజలు ఎవరు ప్రశ్నించలేదు. ఇప్పుడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులే ప్రశ్నిస్తున్నారని విమర్శించారు. ఒకవైపు గ్రామసభలు జరుగుతుంటే ఎమ్మెల్యే పాల్గొనకుండా విదేశీ విహారాలు కొనసాగిస్తున్నాడని తెలిపారు. పరకాల సెగ్మెంట్ లో 3 వేల ఇండ్లు అర్హులైన వారందరికీ ఇచ్చామన్నారు. గృహలక్ష్మి పథకంలో మంజూరు చేసిన పిల్లను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇప్పటికైనా తీరు మారకుంటే బిఆర్ఎస్ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. రైతు బంధును బొంద పెట్టారు. ఆ పథకానికి రాం రాం పలికారన్నారు. 7500 కోట్లను ఎవరికిచ్చారో లెక్కలు చూపాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ మార్కెట్ చైర్మన్ లు, సొసైటీ చైర్మన్లు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మాణము పూర్తయ్యే వరకు ఇసుక లారీలను నిలుపుదల చేయాలి

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త: రాష్ట్రీయ రహదారి పనులను వేగవంతంగా మరమ్మతులు పూర్తి అయ్యేవరకు ఇసుక లారీల రవాణాను నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సూరవీడు ప్రధాన రహదారిపై రెండు గంటలపాటు రాస్తారోకో చేపట్టారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం 11 కోట్లతో ప్రారంభించిన రాష్ట్రీయ రహదారి పనులు నేటికీ 47 కోట్ల రూపాయల వ్యయానికి చేరినప్పుడు రోడ్ల పనులు పూర్తి కాలేదని విమర్శించారు గడిచిన మూడు సంవత్సరాల కాలంలో అక్కక్కడ రోడ్ల మరమ్మతులు నిర్మాణం చేపట్టిన అధిక లోడ్లతో తిరిగిన ఇసుక లారీలవల్ల గుంతలు పడటం ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ఆరోపించారుకాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల మరోవైపు అధిక లోడు లారీల వల్ల మండలంలో సుమారు 35 కిలోమీటర్ల వరకు రోడ్లంతా చిందరవందంగా గుంతలుగా ఏర్పడి గంటలకు



ప్రయాణం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు భద్రాచలం నుంచి రావలసిన ఆర్టీసీ సర్వీసు పూర్తిస్థాయిలో నిలుపుదల చేసుకున్నారు దీంతో ప్రయాణికులు సమయానికి బస్సులు లేక ఈ రోడ్లపై రావడానికి ప్రైవేటు వాహనాలు అధిక సొమ్ముల్ని అడగటంతో ప్రజలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుభవిష్యత్తులో ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వచ్చేలాగా ఉన్నాయని దీంతోపాటు రోడ్డుకు ఇరువైపులా లక్షల రూపాయలు పెట్టుబడితో వేసిన పంటలు రోడ్ల దుమ్ముతో పంటలు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని రైతులు గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు సంఘటన స్థలాన్ని చేరుకున్న ఆర్ అండ్ బి ఏఈ అవినాష్ నాయకులతో చర్చలు జరిపి ఉన్నతాధికారులు టిఎస్ ఎండిసి పిఓ ఫోన్లో సంభాషించి ఇసుక లారీలు త్వరలో నిలుపుదల చేసే విధంగా తమ శాఖ నుండి లేఖ పంపిస్తామని వారం రోజులలో పూర్తిస్థాయిలో పనులు వేగవంతం చేస్తామని దుమ్ములేకుండా మరమ్మతులు సాగే అంతవరకు వాటిని చేపిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు , జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను పిఎసిఎస్ మండల ఉపాధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ, మండల కమిటీ సభ్యులు పరిశిక రాంబాబు, కాపుల వెంకటేశ్వర్లు, పండా శీను, కారం వెంకట నరసయ్య, బొగ్గుల వెంకటనారాయణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో గ్రామసభలు నిర్వహించడం విడ్డూరం:

### బి.ఆర్.ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్

**ములుగు, జనవరి 24, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గ కేంద్రంలో అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభ కార్యక్రమంలో కనీసం ప్రజలు బాధితులు తమ సమస్యలు గోడును వెళ్ళవచ్చు కోకుండా అధికార పార్టీ నాయకులు ప్రజలను అడ్డుకోవడం వారి యొక్క అభద్రతాభావానికి నిదర్శనమని కోగిల మహేష్ అన్నారు.గ్రామ సభల్లో అధికారులు సైతం అధికార పార్టీ నాయకులకు వంత పడటం సోచనీయమని అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తుంటే ప్రతిపక్ష నాయకులను అధికారులు మరియు పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించకుండా ఇక్కడి నుండి వెళ్లిపోమనడం వారి యొక్క అభద్రతాభావానికి నిదర్శనం అని తెలిపారు.కేవలం స్థానిక సంస్థల్లో ఓట్ల కోసమే కోసమే అర్హుల జాబితా అని విడుదల చేస్తూ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల దృష్టి మళ్లించడానికి గ్రామసభల నిర్వహణ తప్ప నిజంగా చిత్తశుద్ధి ఉంటే అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ పెద్దలు లబ్ధిదారుల లిస్టును విడుదల చేశాకే ధైర్యం ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి గ్రామసభల పేరిట తూతూ మంత్రంగా అర్హులను ప్రకటిస్తున్నారని అంతేగాని పేద ప్రజలపై అధికార



కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ప్రేమ లేదని తెలిసిపోతుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ గ్రామసభల్లో ప్రజలు నిలదీస్తుంటే ఏం చేయాలో అర్థం కాక ఇది కేవలం అర్హుల జాబితా అని కాలాన్ని వృధా చేయడానికి ప్రభుత్వ పెద్దలు ప్రాధాన్యత చూపుతున్నారని తెలిపారు. గ్రామసభల్లో ప్రజలు నిల దీస్తుంటే వ్యతిరేకత ఏర్పడకూడదని వారి అసమర్థతను కప్పిపుచ్చు కోవడానికి ప్రతిపక్ష నాయకులను పోలీసుల చేత బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని కోగిల మహేష్ తెలిపారు. ఏమైనా నిజమైన అర్హులకు పేదలకు లబ్ధి చేకూరే దాకా టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కోగిల మహేష్ తెలిపారు.

# మా పార్టీ చేసిన పనులు ప్రజలకు తెలుసు



### కుడుముల లక్ష్మీనారాయణ,

**మంగపేట జనవరి24, ప్రభాతవార్త.** మాయమాటలు చెప్పి గొడవలు సృష్టించే మనస్తత్వం బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబుది కాదని ఈ విషయం కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుండ్ల దేవేందర్ తెలుసుకోవాలి అని మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ అన్నారు మంగపేట మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అన్నారు. పదేండ్లలో రేషన్ కార్డులు ఏమీ ఇయ్యలేదని చెప్పుతున్న కాంగ్రెస్ నాయకులు తెలుసు కోవలసిన విషయం బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో నాలుగు లక్షల పదివేల రేషన్ కార్డులను ఇచ్చిన విషయాన్ని వారు తెలుసుకొలి 2010లో ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క గారి హయాంలో నాగయ్య భార్య శాంతకు అంగన్వాడి టీచర్ ఉద్యోగం ఇచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు 2010లో ఏ ప్రభుత్వం అధికారం లో ఉందో తెలుసుకోవాలి అప్పుడు సీతక్క గారు ఏ పార్టీలో ఉన్నారో తెలుసుకోవాలి గ్రామసభలో పెట్టి అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరామ్మ ఇల్లు,రైతు భరోసా ఇస్తామని చెప్పుకునే మీరు రాష్ట్రంలో మీ పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగా వేదికల మీద మా పార్టీ కార్యకర్తలకే ఇచ్చుకుంటామని చెప్పుతున్నారు, మీరు రాష్ట్రలో జరుగుతున్న గ్రామ సభల వ్యవహారాన్ని చూస్తలేరా ఇది మీ కండ్లకు కనపడటం లేదా ప్రజలంతా కూడా గ్రామసభలలో ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న విషయం నిజం కాదా గ్రామ సభలలో అధికారులు ఒక్కొక్క గ్రామనీకి 600నుడి 900 ఇల్లు ఆయా గ్రామాలలో ఉన్నటు వంటి అర్హులను బట్టి పేర్లను చదువుతున్నారు కానీ మీ ప్రభుత్వం,మంత్రులు బహిరంగ వేదికల మీద నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పుతున్నారు ఆ విధంగా లెక్కిస్తే మన నియోజకవర్గంలో పది మండలాలు ఉన్నాయి కొత్తగా ఏర్పడిన మల్లంపల్లితో కలిపి పది మండలాలకు 3500 ఇళ్లలో డివైడ్ చేస్తే మండలానికి వచ్చే ఇల్లు ఎన్ని గ్రామానికి వచ్చే ఇండ్లు ఎన్ని మీరు ఇచ్చేటి ఎన్ని గ్రామంలో అర్హుల పేరు చదువుతున్నారు కానీ మీరు ఇచ్చే 3500 ఇల్లు నియోజకవర్గంలో ఏ మూలకు కూడా సరిపోతాయి ఇవన్నీ కూడా ఆలోచించుకోకుండా మా జిల్లా పార్టీ అధ్యక్షులైన కాకులమార్రి లక్ష్మణ్ బాబు మీద విమర్శలు చేస్తే సహించేది లేదు నిన్న కన్నాయిగుడెం లో జరిగిన సంఘటనలో రెచ్చగొడితే రెచ్చిపోవడానికి కుమ్మరి నాగేశ్వరరావు అనే వ్యక్తి చిన్నపిల్ల కాదు వారికి అవగాహన ఉన్న వ్యక్తి వారికీ అర్హుల లిస్టులో వారి పేరు లేనందున వారు ఆ విధంగా చేశారు తప్ప బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెచ్చగొట్టే రెచ్చిపోయి జరిగిన సంఘటన కాదు అనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గమనించాలి ఈ విషయాలన్నీ తెలియకుండా మా జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి మీద నోటికొచ్చినట్టు విమర్శలు చేయడం సరైన చర్య కాదని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పీ ఏ సీ ఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ , జిల్లా నాయకులు తాటి కృష్ణ, బీ ఆర్ టీ యూ ములుగు జిల్లా అధ్యక్షులు ఎస్ కే కూర్బన్ ఆలీ,సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, చిట్టీమల్ల సమ్మయ్య,మండల ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి,కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి,మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి ,పార్టీ నాయకులు పంజల సత్యనారాయణ,ఎలవర్తి శ్రీనివాస్,గుడిసేవ నాగేశ్వరావు, రాతంసింగ్ , గోమాస చందర్ రావు, పగడాల వెంకట్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, మండల యూత్ నాయకులు ముప్పారాపు సందీప్, పిల్లలమర్రి వేణు ,సోషల్ మీడియా నాయకులు గుడివాడ శ్రీహరి, బీసీ సాంబయ్య, భూక్య రాములు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కార్యాలయాలను ప్రారంభించిన మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఎంపీ బలరాం నాయక్



**ములుగు జనవరి 24 ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండల పాలన కార్యాలయంను ప్రారంభించిన మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ.శుక్రవారం ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలంను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో తహసీల్దారు కార్యాలయంను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలసి ప్రారంభించారు.అంతకుముందు 33 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గోదాంను మంత్రులు ప్రారంభించారు. ములుగు మండల పరిధిలోని మల్లంపల్లి, రామ చంద్రాపురం, భూపాల్నగర్, మహ్మద్ గౌస్ పల్లి దేవనగర్, శ్రీనగర్, శివతండా,ముద్దునూరు తండా, గుర్తూరు తండా, కొడిశలకుంట పంచాయతీ లతో మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో మార్నేని రవీందర్ రావు డీసీసీబీ, చైర్మన్ వరంగల్, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, బొక్కా సత్తిరెడ్డి, చైర్మన్ పీఏసీఎస్ ములుగు, మర్రి రాజు యాదవ్, ప్యాక్స్ ములుగు వైస్ చైర్మన్, సర్దార్ సింగ్, డీసీఓ తహసిల్దార్ విజయ భాస్కర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో గంజాయి పట్టివేత.

**మంగపేట జనవరి24, ప్రభాతవార్త .** మంగపేట మండలంలో ని కమలాపురం లో గంజాయి దొరకడంతో పోలీసులు కలవరానికి గురయ్యారు. ఎప్పటి నుండో మంగపేట పోలీసులు గంజాయి రవాణాపై నిఘా పెట్టారు.




ఎట్టకేలకు గంజాయి ని పట్టుకున్నారు. మంగపేట పోలీస్ స్టేషన్ లో మంగపేట ఎస్ ఐ. టీ వీ అర్ సూరి ఆధ్వర్యంలో ఏటూరునాగారం. సి. ఐ. ఎ.శ్రీనివాస్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసారు . ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగపేట పోలీసులు గురువారం రాత్రి కమలాపురంలోని శ్రీఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర వాహనాల తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా ఉండడంతో వారిని విచారించగా వారు 1)మొరం కుమార్, తండ్రి మాసయ్య (25) సం,వాజేడు మండలం , 2) వావిలాల సంతోష్ తండ్రి పోషాలు, వయసు (24) వెంకటాపురం 3)నరందాసరి ప్రవీణ్ కుమార్ తండ్రి బాలు, వయసు 19 వెంకటాపురం అని తెలిపి వారి దగ్గర ఉన్న బ్యాగు చెక్ చేయగా దాంట్లో 2.5 కేజీ కిలోల గంజాయిని గుర్తించి వారిపై వారిపై క్రిమినల్ కేసు బుక్ చేయడం జరిగిందని ఈరోజు వారిని జ్యూడిషియల్ కస్టడీ కి పంపించడం జరిగిందని పట్టుకున్న గంజాయి యొక్క విలువ 63000 అని తెలిపారు గంజాయి పట్టుకున్న అధికారులను అభినందించారు ప్రస్తుత కాలంలో యువత చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని తల్లిదండ్రుల గుర్తించి వారిని సరైన మార్గంలో పయనించే విధంగా బాధ్యతతో వ్యవహరించే విధంగా చర్యలు తీసుకోవాలని గంజాయి అమ్మిన సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని గంజాయి వివరాలు తెలిపిన వారికి సరైన పారితోషికం ఇవ్వడం జరుగుతుందని వారి వివరాలను కూడా గొప్యం గా ఉంచడం జరుగుతుందని సిఐ చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మంగపేట ఎస్సై టీవీ ఆర్ సూరి ,హెడ్ కానిస్టేబుల్ చుక్కయ్య కానిస్టేబుల్స్ మోహన్ ,ప్రసాద్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో నిరుపేద ప్రజలకు ఒరిగింది ఏంటి..?

### సిపిఎం నాయకులు ఎండి దావూద్.

**ఏటూరునాగారం రూరల్ జనవరి 24, ప్రభాతవార్త :** ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ప్రజలకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి సర్వే నిర్వహిస్తే సర్వే మొత్తం తప్పులతడకమయం అయిందని శుక్రవారం జరిగిన ప్రజా పాలన సభలో అర్థం అయిందని ఇందిరమ్మ ఇల్లు లిస్ట్ చదివిన తర్వాత తెలిసింది ఏంటంటే సర్వే బృందాలు కొంతమంది ప్రజలు పెట్టిన భ్రమలకైనా లోనై ఉండాలని. లేదంటే సర్వే నిర్వహించే విధానం అయినా తెలిసి ఉండకపోవచ్చు అని 80 ఇల్లు లిస్టులో బాగా ఉన్నవారి పేర్లే ఉన్నాయని అదేవిధంగా స్థలం లేక ఇళ్ళ మంజూరి అయిన వారి లిస్టులో 90 శాతం స్థలాలు ఉన్నవారే ఉన్నారని అసలు సర్వే బృందాలు ఎవరెవరు ఏ ఏ ప్రాంతంలో నిర్వహించారు పరిశీలించి వారిపై చర్యలు తీసుకొని తిరిగి రీ సర్వే నిర్వహించి పేదలు, నిరుపేదలు ఎవరో గుర్తించి దశలవారీగా మంజూరు చేసే పని చేయాలని ప్రభుత్వానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ హితవుపలికారు. గత ప్రభుత్వం మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీయించి అప్పుల రాష్ట్రంగా మార్చి ఇప్పుడు దొంగె దొంగ అన్న చందనంగా ఉందని 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని దిగ్విజయంగా పరిపాలించామని చెప్పుతూ సంవత్సరం పూర్తయిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఎంతవరకు సమంజసం అని దావూద్ అన్నారు. కేంద్రంలో మూడోసారి ముచ్చటగా చావుతప్పి కండ్లు



లొట పోయినట్లు బిజెపి ప్రభుత్వం ఒకవైపు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మారుస్తూ దేశానికి రైతే రాజు అన్న దాన్ని రైతును బికారి లాగా చేసి రైతు చట్టాలు తీసుకువచ్చి మరొకవైపు యుపిఏ మొదటి ప్రభుత్వంలో వామపక్షాల పోరాట ఫలితంగా సాధించుకున్న జాతీయ ఉపాధి హామీ పనులకు బడ్జెట్ తగ్గించి ఇప్పుడు నీతులు వల్లిస్తూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం రైతు భరోసా అని ఉపాధి హామీ పనులకు లింకుపెట్టి ఇన్ని రోజులు పని చేస్తే వర్తిస్తుంది అని లింకు పెట్టి అసలు న్యాయంగా ఎవరికైతే అందాలో వారికి అందకుండా చేయడం సరికాదని అన్నారు. ఏదైతే రేషన్ కార్డు,పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ఇలాంటి సంక్షేమ పథకాలు ఉన్నాయో అర్హులైన ప్రతి పేదవాడికి దశలవారీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏదైతే గత ప్రభుత్వం రుణమాఫీ అని కాలం దొర్లించాడు ఈ ప్రభుత్వం కూడా అదే తంతుగా కనబడుతుందని ఈ బూర్జువ ప్రభుత్వాలన్నీ కూడా ఒక్క తానులో మొక్కలునని ప్రభుత్వం పై దావుద్ మండిపడ్డారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది

### భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు



**వాజేడు ప్రభాతవార్త** ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగు తుందని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని మురుమూరు గ్రామసభలు ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను వర్తింప చేయడానికి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులకు రైతు భరోసా ఇచ్చినట్లే భూమిలేని నిరుపేద కూలీలను గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చక్కటి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ ఫలాలు అందించే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు ఎవ్వరు కూడా నిరాశ పడకుండా రానివారు ఎవరైనా ఉంటే మరల దరఖాస్తులు చేసుకోవాలని రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రతి ఒక్క పేదవాడికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. ఎవరు కూడా అదే పడకూడదు అందరికీ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరిగే విధంగా తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీఓ శ్రీకాంత్ ఏపీవో రాజ్ సీఐ బండార్ కుమార్ ఈసీ సచ్చేందర్ పంచాయతీ కార్యదర్శి గడ్డం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే :** గ్రామ సభలకు హాజరైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని నాగారం పంచాయతీ సిబ్బంది అయినా వాసం నీలాద్రి భార్య ఇటీవల ప్రమాదవశత్తు గాయపడి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని శుక్రవారం పరా మర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యాన్ని పెంపొం దించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల వాసు బాబు మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత మాజీ ఎంపీపీ శ్యామల శారద సొసైటీ ఉపాధ్యక్షులు జగన్నాథరాజు కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్య కాకర్లపూడి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల పేరుతో ప్రజలను మరోసారి మోసం చేయనున్న కాంగ్రెస్

### బి ఆర్ ఎస్ మండలపార్టి

**ప్రభాత వార్త ఏటూరు నాగారం;** ఏటూరునాగరం మండల కేంద్రంలో నీ మేజర్ గ్రామపంచాయతీ గ్రామసభ ప్రజలను మోసం చెసే విధంగా ఉందని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షడు గడదాసు సునీల్ కుమార్ విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభ నిర్వహించే అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మారి కేవలం ప్రజలను మోసం చేయడం కొరకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 2వేల మంది లబ్ధిదారుల పేర్లను చదివి ప్రజలను మోసం చేస్తున్నారు. ఏటూరునాగారం గ్రామపంచాయతీ లోఈరోజు గ్రామ సభలో ఎంతమంది అర్హులకు ఎన్ని ఇండ్లు ఇస్తున్నారు ఎన్ని ఇండ్లకు గ్రామ సభ తీర్మానం చేసింది. అన్న లిస్టు ప్రకటించ కుండా,గ్రామ సభకు వచ్చిన ప్రజల అభిప్రాయాలను తెలుసు కోకుండానే గ్రామ సభ అయిపోయిందని వెళ్ళిపోయినారు, గ్రామపంచాయతీ ఎన్నికలలో లబ్ధి పొందడం కొరకు గ్రామాలలోస్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందే కొరకు ప్రకటించిన లిస్టును బూచిగా చూపిమరొక్క మారు ప్రజలను మోసం చేసుకుంటూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందడం కొరకు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు నిజంగాఅధికార కాంగ్రెస్ పార్టీచిత్తశుద్ధి ఉంటే నిజమైన ఇల్లు లేని లబ్ధి దారులకొరకు ఇల్లు ఇవ్వాలి అనుకుంటే ఈ గ్రామ సభలో మేజర్ గ్రామపంచాయతీలో ఎంతమందికి శాంక్షన్ అయిందో ఆ సాంక్షన్ లిస్టు ప్రకటించాలి. అలా ప్రకటించకుండా మభ్యపెడుతూ...... అర్హులైన లబ్ధిదారులు గ్రామసభలో అడగడానికి విషయం తెలుసుకోవడానికి ముందుకు వస్తే అధికారులు గ్రామసభ అయిపోయిందని వెళ్లిపోండి అని వెళ్లిపోండి అని చెబుతూ ప్రజలను మోసం చేసినట్టుగా ఉందని. ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీలో ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని గుర్తించాలని రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డులకు,గ్రామాలకు వచ్చినప్పుడు ప్రతి ఒక్క గ్రామ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈరోజు చదివిన 2000 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లు సాంగ్స్ న్ ఇచ్చిన తర్వాతనే గ్రామాల్లోకి రావాలని మండల తీళిళీ పార్టీ పక్షచాన డిమాండ్ చేస్తున్నాం. ఎల్లప్పుడు నిజమైన లబ్ధిదారులకు ఇల్లు వచ్చేంతవరకు మేము వారి వెంటే ఉండి వాళ్లకు ఇల్లు వచ్చేంతవరకు వాళ్ళకు మద్దతుగా ఉంటామని ఈసందర్భంగా తెలియజేస్తున్నాము.మండల ప్రజలు అందరు ఆరు గ్యారంటీ పేరుతో 420 హామీలు ఇచ్చి ప్రజలను మొసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మారొక్క సారీ ప్రజలను నమ్మించిమోసం చేయాలనీ చూస్తుంది అని సునీల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలోబి ర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఏటూరునాగారం వార్త

# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

### స్థానిక తాహసిల్దార్, ఎంపీడీవో. ఏవో. ఎంపీ ఓ.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని గోవిందరావుపేట మండలంలో శుక్రవారం నాడు స్థానిక తాహసిల్దార్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి సృజన్ కుమార్, ఏవో రెడ్డి జితేందర్ రెడ్డి మండల ఎంపీడీవో చల్వాయి ప్రత్యేక అధికారి జోహార్ రెడ్డి ప్రజలెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. మచ్చా పూర్ రాఘవపట్నం గ్రామాలలో స్థానిక ఎంపీ ఓ శరత్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఈ పథకాలకు అర్హత కలిగి ఉండి జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికల కోసం గోవిందరావుపేట కార్యదర్శి దేగల శంకర్, చల్వాయి గ్రామ కార్యదర్శి చుంచు భారతి అధ్యక్షతన చల్వాయిలో నిర్వహించి నారు. అలాగే శుక్రవారం నాడు గోవిందరావుపేట మండలంలోని రాఘవ పట్నం,మచ్చాపూర్,గ్రామాలలో గ్రామసభలునిర్వహించారు. చల్వాయిలో కొంతమంది తమ పేర్లు లిస్టులో లేవంటూ కాసేపు ఆందోళన చేయగా ఎంపీడీవో జోహార్ రెడ్డి చల్వాయి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మరల దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చేస్తామని నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది.అనంతరం పథకాలు వివరాలను ప్రభుత్వం సంకల్పం వివరించారు. ఆయా జాబితాలలో పేర్లు లేని అర్హుల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకున్నారు ఇందిరమ్మ ఇండ్లు అర్హుల జాబితాలలో సొంత ఇల్లు ఉన్న వారిని చేర్చాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు ఉన్న వారి పేర్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ప్రకటించాలన్నారు.ఏమైనా సందేహాలు తలెత్తితే ఎంపీడీవోని గాని గ్రామ కార్యదర్శిని గాని సంప్రదించాలని సూచించారు.గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్ ఐ కమలాకర్,పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



**ప్రభాత వార్త : ఏటూరు నాగారం :** ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి స్థానిక శ్రీబీళీ పాఠశాలను శుక్రవారంసందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు, ఈ సందర్భంగా లీలిది గారు మాట్లాడుతూ తనని గెలిపించి, ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచారాని అందుకు అనుగుణంగా నేను ఎటువంటి వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించకుండా పనిచేసి ఉపాధ్యాయ వృత్తిగౌరవాన్ని పెంచే విధంగా పనిచేశానని చెప్పారు. ్ఖు లో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్స్ జనవరి 31 నాటికి క్లియర్ చేయాలని, గిరిజన సంక్షేమ దిళిగి లకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, పర్యవేక్షణ పోస్టులు మంజూరు చేయాలని,పెండింగ్ లీదీలీ బిల్లులు విడుదల చేయాలని, అలాగే గిరిజన సంక్షేమ ఆశ్రమ జూనియర్ కాలేజీ కాంట్రాక్టు లెక్చరర్స్ కు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బివీ 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. గిళీగీగినీ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, ములుగు జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య, గిశిగినీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, దిళిగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోదేం రవీందర్, గిళీగీగినీ ములుగు జిల్లా కోశాధికారి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి రీ చెంచయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే నా వృత్తి.

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట, జనవరి 24, ప్రభాతవార్త:*

ప్రజలకు సేవ చేయడమే నా వృత్తి అని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టనున్న నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భాగంగా శాయంపేట మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఈనెల 26 నుండి ప్రారంభ అవుతుందని వెల్లడించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఆరు గ్యారెంటీ ల అమలు చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అర్హులైన అందరికీ సంక్షేమ అందించాలని లక్ష్యంతో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి సిలిండర్ గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించి అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ, తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర,ఏవో, ఏపీవో అనిత, గంగజమున ఆర్ఐ రమేష్ ఖన్నా, ఎం పి ఓ ఏఈఓ ,పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, పరకాల ఏ ఏం సి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, బాసాని చంద్రప్రకాష్ పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది

### భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు

*వాజేడు ప్రభాతవార్త*

ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని మురుమూరు గ్రామసభలు ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను వర్తింప చేయడానికి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులకు రైతు భరోసా ఇచ్చినట్లే భూమిలేని నిరుపేద కూలీలను గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చక్కటి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ ఫలాలు అందించే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు ఎవ్వరు కూడా నిరాశ పడకుండా రానివారు ఎవరైనా ఉంటే మరల దరఖాస్తులు చేసుకోవాలని రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రతి ఒక్క పేదవాడికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. ఎవరు కూడా అదే పడకూడదు అందరికీ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరిగే విధంగా తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీఓ శ్రీకాంత్ ఏపీవో రాజ్ సీఐ బండార్ కుమార్ ఈసీ సచ్చేందర్ పంచాయతీ కార్యదర్శి గడ్డం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే : గ్రామ సభలకు హాజరైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని నాగారం పంచాయతీ సిబ్బంది అయినా వాసం నీలాద్రి భార్య ఇటీవల ప్రమాదవశత్తు గాయపడి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల వాసు బాబు మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత మాజీ ఎంపీపీ శ్యామల శారద సొసైటీ ఉపాధ్యక్షులు జగన్నాథరాజు కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్య కాకర్లపూడి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్ల బీఆర్ఎస్‌తో ప్రజలకు ఒరిగిందేమి లేదు

### -కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం
### -అర్హులకు అండగా నిలుస్తాం
### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త*

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అర్హులందరికి అండగా నిలుస్తామని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని, పదేళ్లలో ఏమి చేయాలనీ ప్రతిపక్ష పార్టీలు మాట్లాడితే సహించేది లేదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గెలిచిన నాటి నుండి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని, ప్రజాపాలన అందిస్తున్నామని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలు ఈ నెల 26 నుండి అమలు చేయనున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమం, జోడెడ్ల మాదిరిగా ముందుకు సాగుతున్నాం నాడు ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రజలకు ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే ఉచితంగా మహిళలకు బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణి,, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. మిగిలిన హామీలను నేడు ఎంతో ఘనంగా అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామంలో కానీ, పట్టణం కానీ లేదు అని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల పంపిణి జరిగిందని విషయాన్ని గుర్తు చేశారు. నిజమైన అర్హులకు తప్పకుండా పథకాలు అమలు జరుగుతాయని, ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలని చూస్తున్నారని ప్రజలే వాళ్లకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. ఈ ప్రక్రియ నిరంతరం అని గుర్తు చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో గత పాలకులు కొత్త రేషన్ కార్డు కానీ, కొత్త ఇండ్లు కానీ ఇచ్చిన దాఖలాలు లేవు కానీ ఇప్పుడు మాత్రం పక్క జిత్తులుగా నాటకాలు వేస్తూ ప్రజలను పక్క ద్రోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలో నేరుగా తిరుగుతున్నానని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# మాజీ బీఆర్ఎస్ కౌన్సిలర్ దంపతులపై దాడి అమానుషం

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త*

మాజీ బిఆర్ఎస్ కౌన్సిలర్ దంపతులపై దాడి అమానుషమైన చర్య అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మాజీ కౌన్సిలర్ దంపతుల శివరాత్రి వెంకటమ్మ- స్వామిలపై కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడుతో పాటు మరికొంత మంది దాడి చేయగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి దాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న టైంలో టీయూఎఫ్‌డిఐసీవో ద్వారా మంజూరైన నిధులతో టెండర్లు పూర్తయి పనులు చేస్తున్న 20మంది కాంట్రాక్ట్ అగ్రిమెంట్లను ఇప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన ఏజెన్సీ కాంట్రాక్టర్లకు ఇప్పించడం పనులు చేయించడం అధికార దుర్వినయోగం అన్నారు. రోడ్డు వెడల్పులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు సమ్మతమే రోడ్డు వెడల్పులో భాగంగా శివరాత్రి స్వామి-వెంకటమ్మ ఇంటి గోడ కూల్చే కుట్రని మున్సిపాలిటీ అధికారుల అనుమతులను మాటలను బేఖాతరు చేసి కాంగ్రెస్ గుండాలు వారిపై దాడి చేయడం అక్రమమన్నారు. కాంగ్రెస్ వాళ్లకు ఒక న్యాయం ఇతర సామాన్యులకు ఒక న్యాయమా అన్నారు. మహిళపైన విచక్షణ రహితంగా దాడి చేస్తుంటే పోలీస్ అధికారులకు ఫోన్ చేసిన స్పందన లేదన్నారు. ఏ ఒక్క పోలీస్ అధికారి కూడా ఇప్పటి వరకు దాడి జరిగిన స్థలాన్ని రాకపోవడం ఏమిటి? దెబ్బలతో పోలీసు స్టేషన్ వెళ్తె రసీదు ఇచ్చే వారు కూడా కరువయ్యారు. పోలీస్ స్టేషన్లో, 15. 20 సంవత్సరాల నుంచి ఇలాంటి విచక్షణ రహిత దాడులు రాజకీయ వాతావరణం నియోజకవర్గంలో ఎప్పుడు లేవు. దెబ్బలతో పోయిన మహిళలకు అవమానపరిచే విధంగా ప్రవర్తించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అసైన్డ్ భూములలో గత 30 సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులు పడుతుంటే వారితో సెటిల్మెంట్ చేసుకోవాలని పోలీసులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారికి నేను ఫోన్ చేయడం జరిగింది. కానీ ఏ ఒక్క పోలీస్ అధికారి నా ఫోను రిసీవ్ చేసుకోలేదన్నారు. ఏ ఒక్క కార్యకర్తకు ఎలాంటి నష్టం జరిగిన ఒకపై సహించేది లేదన్నారు. దాడి జరిగిన తర్వాత పిటిషన్‌తో పోలీస్ స్టేషన్‌కి వెళ్తే శివరాత్రి స్వామి ఫ్యామిలీని బయట నిలబెట్టి మొదట స్టేషన్లకి కాంగ్రెస్ వాళ్లని పిలిపించి వారితో మంతనాలు జరిగిపి కుట్రలు చేసి ఎమ్మెల్యే జెసిబి డ్రైవర్తో ఎస్సీ ఎస్టీ కేసు పెట్టడం జరిగింది. డ్రైవర్‌తో శివరాత్రి స్వామికి ఏమి సంబంధం? ఆ డ్రైవర్ కుల గోత్రాలు అతనికి ఎలా తెలుస్తాయన్నారు. దాడి చేసిన వారిని వదిలేసి దెబ్బలు పడిన వారిపైన ఉల్టా కేసు పెట్టడం నర్సంపేట పోలీసులకు మాత్రమే చెల్లుతుంది. కాంగ్రెస్ నాయకులు పోలీసులు కలిసి నర్సంపేటలో కబ్జాలకు కమీషన్లకు, వసూళ్లకు వాటాలకు పాల్పడుతూ అరాచకాలను సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, కౌన్సిలర్ దేవోజు సదానందం, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్‌రెడ్డి, యూత్ పార్టీ కార్యదర్శి నాయిని వేణుచంద్, వార్డు అధ్యక్షులు బీరంనాగిరెడ్డ, సంపంగి పాలయ్య, మద్దెల సాంబయ్య, పైసా ప్రవీణ్, చుక్క అనిల్, పల్నాటి సాంబయ్య, బాబు, ఎండి ఇర్ఫాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ముగిసిన ప్రజ పాలన గ్రామ సభలో
## అక్కడ అక్కడ ఘర్షణ లబ్ధిదారులు అధికారులను నిలదీత ...

### నిరంతర ప్రక్రియ అర్హులకు ఎప్పుడైనా లబ్ధిదారులు హెల్ప్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు....
### డి ఆర్ డి ఓ శ్రీను...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈనెల 21 నుండి మొదలై 24 వరకు ముగియాగా గత మూడు రోజుల నుండి వివిధ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు సెక్రెటరీ అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మొదలగువారు గత నెలలో సమగ్ర సర్వే చేయించి లబ్ధిదారులను ఎంపిక చేయడంలో మండల అధికారులు గ్రామ సెక్రెటరీ ముందుండగా నేటి వరకు గ్రామ సభలు పూర్తిగా ముగిశాయి అదేవిధంగా చివరి రోజున మండల కేంద్రానికి డిఆర్డిఓ అధికారి శ్రీను మండల కేంద్రానికి వచ్చి లబ్ధిదారుల గ్రామసభకు హాజరై సంతోషం వ్యక్తం చేశారు ప్రజా పాలనలో నిరంతర ప్రక్రియ అని అప్లికేషన్ చేయనివారు హెల్ప్ లైన్ డిస్క్ ద్వారా అప్లై చేసుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు . రేషన్ కార్డులు రైతు ఆత్మ భరోసా మొదలగు సంక్షేమ పథకాల విషయాలపై జిల్లా అధికారులు విషయాన్ని క్షుణ్ణంగా తెలియజేశారు కొన్ని గ్రామాలలో ఇండ్లు లేనివారికి ఇంద్రమ్మ ఇల్లు ఏర్పాటు చేయడంలో అదేవిధంగా ఇండ్లున్నవారికి మళ్ళీ పేర్లు రావడం ఘర్షణ జరగగా మండల అధికారులు వారిని శాంతింప చేశారు వాటిని మళ్లీ పరిశీలించి ఫిల్టర్ చేస్తామని అధికారులు తెలియజేశారు కొన్ని గ్రామాలలో వ్యవసాయ అధికారులు సరియైన పద్ధతిలో వ్యవసాయ భూములపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని కొందరు ఆవేదన చెందగా ఎంపిక చేయడంలో శ్రద్ధగా ఉన్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అధికారులు ఈ సందర్భంగా అన్నారు అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి అర్హులైన ప్రతి పేదవారికి వర్తింప చేస్తామని అన్నారు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అనేటివి నిరంతర ప్రక్రియని గ్రామసభలు ఎప్పుడైన ఉంటాయని హెల్ప్ డెస్క్ ల ద్వారా అర్హులైన వారు అప్లై చేసుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు అలాగే నూతన మండలంలో నూతన్ రేషన్ కార్డులు 3607 ఇందిర ఇండ్లు 4943 దరఖాస్తులు రాగ సాగు చేస్తున్న ప్రతి రైతుకు 12 వేల రూపాయలను జనవరి 26న రైతు ఖాతాలోప్రభుత్వం జమ చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు గ్రామ సభల ద్వారా హర్షత కలిగిన దరఖాస్తులను పరిశీలించి ఎంపిక జరిపిస్తామని అధికారులు తెలిపినప్పటికీ లబ్ధిదారులు కొంతమంది 5 6 గంటల దాకా దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ . రైతు భరోసా ద్వారా 2023 ఉపాధి హామీ పథకంలో నెలలో 24 రోజుల నుండి ఉపాధి హామీలో కూలి పని చేసిన వారికి ఎలాంటి భూమి లేకుండా ఉన్నవారికి పథకం వర్తింపజేసి సెలెక్ట్ చేశామని కొంతమందిని నివేదికను ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు అదేవిధంగా వ్యవసాయ అధికారి ఆఫీసర్ రాజకుమార్ వ్యవసాయం చేయలేని భూములను రైతు భరోసా కింద ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వామని మరొకసారి సరి చేస్తామని ఈ సందర్భంగా గ్రామసభలలో వినిపించారు స్థానిక తాసిల్దార్ జగత్ సింగ్ ఆయా గ్రామాలలో రేషన్ కార్డులు పిల్లల నమోదు కార్యక్రమాలను పలు అంశాలపై తెలియజేశారు గ్రామసభలో అగ్రికల్చర్ ఏఈఓ ఆర్ ఐ లు ఎంపీడీవోలు ఎంపిఓలు అంగన్వాడీ టీచర్లు గ్రామ సెక్రెటరీ పాల్గొని విజయవంతం చేసినట్లు వారు తెలిపారు గ్రామ సభలలో పాల్గొన్న వల్భాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌతం పాల్గొని విజయవంతం



## దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదుచేయాలి
### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామటౌన్, జనవరి 24 ప్రభాతవార్త :*

ప్రజాపాలన గ్రామ/వార్డుసభల అభ్యంతరాల దరఖాస్తుల వివరాలను ఆన్లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని మండలపరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతోన్న ప్రజాపాలన గ్రామ/వార్డు సభల్లో వచ్చిన రేషన్ కార్డులు, ఇందిరమ్మఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల వివరాల ఆన్లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆన్లైన్ నమోదు విధానాన్ని నిశితంగా పరిశీలించి, పలుసూచనలు చేశారు. దరఖాస్తులలోని కుటుంబాల సమగ్ర వివరాలను ఖచ్చితత్వంతో తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకుండా ఆన్లైన్‌లో నమోదు చేయాలని, ఈ ప్రక్రియలోవేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆపరేటర్లకు సూచించారు. అనంతరం స్థానిక మండలరిసోర్స్ కేంద్రంలో ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నేపథ్యంలో ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రాముఖ్యతపై మండలస్థాయిలో విద్యార్థులకు నిర్వహిస్తోన్న వ్యాసరచన, ఉపన్యాస పోటీలను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగం కల్పించిన ఓటువిలువ గురించి విద్యార్థులను అడిగారు. అలాగే ఓటుఎంతో విలువైందని, ఓటు ప్రాధాన్యతను వారికి వివరించారు. ఈ పర్యవేక్షణలో జెడ్పీ సీఈఓ మాధురీషా, ఎంపిడిఓ హరికృష్ణ, ఎంపీఓ సంపత్ కుమార్, తహసీల్దార్ హుస్సేన్, ఎంఈఓ రాజేందర్, ఉపాధ్యాయులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏం చేశామని సన్మానాలు..!
### - ఐదేళ్లకాలంలో ప్రజాఅవసరాలు తీర్చడంలో కౌన్సిల్ విఫలం
### - ఎజెండాపై కనీస చర్చపెట్టకుండానే ఆమోదించడం సిగ్గుచేటు
### - కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఐదేళ్ల కాలంలో ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో కౌన్సిల్ పూర్తిగా విఫలమైందని... ఈ ఐదేళ్ల కౌన్సిల్ కాలంలో ఏం పనులు సాధించామని సన్మానాలు చేసుకోవాలని జనగామ పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం జరిగిన జనగామ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ మాట్లాడుతూ ఐదేళ్లకాలంలో కౌన్సిల్ సమావేశాల్లో ఏనాడూ కూడా ఎజెండాపై కనీసం చర్చపెట్టకుండా ఆమోదించుకోవడం సిగ్గుచేటన్నారు. ఐదేళ్లకాలంలో ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో ఈ కౌన్సిల్ పూర్తిగా విఫలమైందని, తాము ప్రజలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోలేకపోయామన్నారు. కనీసం సమస్యలపై చివరి రోజైన కౌన్సిల్ సమావేశంలో చర్చిద్దామంటే కూడా అడ్డుకోవడం చాలా బాధకరం అన్నారు. చివరి సమావేశంలో తొమ్మిది లక్షల రూపాయలు ప్రజల సొమ్ము అంటే సాధారణ పద్దుకింద పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎలాగూ ఇది చివరి కౌన్సిల్ సమావేశం కదా మున్సిపల్‌లో ఉండే ప్రజల సొమ్ము మొత్తం కాజేయడానికి సమావేశం పెట్టినట్లుందని విమర్శించారు. ఈ ఐదేళ్ల పదవీకాలంలో మేము తృప్తిగా లేమని, కౌన్సిలర్‌గా వార్డు అభివృద్ధి జరగాలని అవకాశం కల్పించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలతోపాటు క్షమాపణలు కూడా కోరుతున్నానని తెలిపారు. అదేవిధంగా ప్రజల సేవా విషయంలో అధికారులను ఏమైనా ఇబ్బంది పెడితే మన్నించాలని కోరారు. ప్రజలకు సేవ చేయలేనప్పుడు సన్మానాలు, సత్కారాలకు అర్హత లేదని, అందుకే సన్మానాలను తిరస్కరించి సమావేశం నుంచి వచ్చేశామని కౌన్సిలర్ అనిత వేణుమాధవ్ తెలిపారు.



వరంగల్ వార్త

## యువకులు నైపుణ్యత తో కూడిన క్రీడాకారులుగా ఎదగాలి
### క్రీడా సామగ్రి వితవరణలో రాజ్ కుమార్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల పరిధిలోని ఇందిర నగర్ గ్రామ టీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ అంబేద్కర్ యూత్ సభ్యులకు క్రీడా సామగ్రిని ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షులు , సందెల నరేష్, మాట్లాడుతూ ఇంద్రనగర్ గ్రామ యువతకు అంబేద్కర్ సంఘా సభ్యులకు క్రీడా సామగ్రి నీ అందించిన. అంబాల రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపినట్లు మీడియా ద్వార వారుతెలిపారు ప్రతి ఒక్కరూ యూత్ నీ ప్రొచ్చహించి ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారన్నారు ఈ కార్యక్రమములో అధ్యక్షులు సందేల నరేష్ తో పాటు ధాత రాజు కుమార్ రేషన్ డీలర్ కదారి రాజారాం మాజీ సర్పంచ్ రమా ప్రసాద్ శ్రీకాంత్ మాజీ, వార్డ్ సభ్యులు, కదారి, సందీప్, కదారి, దాస్ గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై ని కలిసిన బిఆర్ ఎస్ నాయకులు....

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ నాయకులు ఈర.కమలాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సై భిమదేవరపల్లి హన్మకొండ తదితర ప్రాంతాలలో పని చేసి ప్రజలమన్నులను పొందారని ఎస్సై మంచి సౌమ్యుడు అని ఆయన ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ కు రావడం ఆనందదాయకం అని ఈ సందర్భంగా కమలాకర్ అన్నారు. కమలాకర్ తో పాటు టీ అర్ ఎస్ నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈర సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

*నడికూడ, జనవరి24,ప్రభాతవార్త :*

నడికూడ మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యుడు కడివెండి సుదర్శన్ చారి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా.. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపి వారి తరుపున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, నడికూడా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి , ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సలహాదారులు బండోజు రమేష్ చారి, క్రిష్టాది సాంబయ్య చారి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు

*రఘునాథపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :*

ఆరులైన ప్రతీకుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయభరోసా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. కంచన్‌పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ రాంబాబు స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన చేస్తూ అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమపథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల26 నుండి రాష్ట్రంలో పేదప్రజల కొరకు నాలుగు సంక్షేమపథకాలు అమలుచేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా కింద రైతుకు పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థికసహాయం అందించడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని చైర్మన్ స్పష్టం చేశారు. లిస్టులో పేర్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈ పథకాలు అమలు జరుగుతుందని, నిరుపేదలపట్ల ప్రభుత్వానికి ఉన్నచిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడులక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటునే పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. కావాలనే కొంతమంది ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిపక్ష నాయకులు ఆహ్వానించలేకపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేసిందన్నారు. ఒక్క ఏడాది కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్లరూపాయల పంటరుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని అన్నారు. ప్రజలు ఆశించిన విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తానాని వెల్లడించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మోసిన్, ఏఈఓ కరణ్‌కుమార్, ఎస్సై దూదిమెట్ల నరేష్‌యాదవ్, పంచాయతీకార్యదర్శి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కూలర్ రవిగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 31లోగా రైతుభరోసా పథకంకు దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :*

రైతుభరోసా పథకంకింద కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు ఇంతకు ముందే పాసుపుస్తకం కలిగి ఉండి కూడా దరఖాస్తు చేసుకోని రైతులు, అలాగే బ్యాంకు ఖాతా వివరాల్లో మార్పులు చేర్పులు చేసుకోవాలనుకునే రైతులు ఈనెల 31లోగా వ్యవసాయ విస్తరణాధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంటపెట్టుబడి సహాయ పథకం, (యాసంగి 2024 -25,) 01.01.2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు గాను పట్టాదారు పాసు పుస్తకం (లేదా) డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకుసేవింగ్స్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫార్మ్‌సంబంధిత ఈ పత్రాలను మీక్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తరణాధికారికి సమర్పించాలని ప్రకటనలో కోరారు. గతంలో పట్టాదారుపాసు పుస్తకం కలిగి రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోని రైతులు కూడా దరఖాస్తు చేసుకోగలరని వెల్లడించారు. గతంలో పంటపెట్టుబడి సహాయం వచ్చిన రైతులబ్యాంకు, అకౌంట్‌నంబర్‌లలో మార్పులు చేసుకోవాలనుకునే రైతులు దరఖాస్తు ఫార్మ్‌ను నింపి ఇవ్వాలన్నారు. జనవరి1, 2025 నాటికి భూభారతి (ధరణి) పోర్టల్‌లో ఉన్న పట్టాదారుల డేటా, రైతుభరోసా పథకం కింద అర్హులైన కర్షకులకు సాయం అందించేందుకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఎ) నుంచి పొంది, డిజిటల్ సంతకం అయిన రైతులు అర్హులని వివరించారు. గతంలో రైతుబంధు పొందిన రైతులు మరోసారి దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఆర్‌టీసీ డ్రైవర్లకు రోడ్డుభద్రతపై అవగాహన

*జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :*

జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జనగామ ఆర్టీసీడిపోలో బస్సుడ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జనగామ జిల్లా రవాణా అధికారి జీవి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో బస్సుడ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించడం జరిగిందన్నారు. అదేవిధంగా వివిధ రకాల ట్రాన్స్పోర్ట్ వాహనాలు రోడ్డుటాక్స్ సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈరోడ్‌టాక్స్ ఈనెల31లోపు చెల్లించాలని, చెల్లించని యెడల25 అపరాధ రుసుముతో చెల్లించాల్సివస్తుందని. ఒకవేళ వాహన తనిఖీ సమయంలో పట్టుబడినచో రూ.200అపరాధ రుసుముతో చెల్లించాల్సి వస్తుందని సూచించారు. కావున ట్రాన్స్పోర్ట్ వాహనదారులు రోడ్‌టాక్స్ సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్, సమద్ కార్యాలయ సిబ్బంది, ఆర్‌టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.




# పల్లా - రాజయ్యలు నోరు అదుపులో పెట్టుకోవాలి

### - ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు

*రఘునాథపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :*

నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు అడ్డగోలు విమర్శలు చేయడం మూర్ఖత్వమని... ఇప్పటికైనా ఇద్దరు నోరు అదుపులోపెట్టుకోకపోతే ఖబర్దార్... ప్రజలచేతిలో మీకు గుణపాఠం తప్పదంటూ జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశలో ఆయన మాట్లాడుతూ పల్లా, రాజయ్యలు తమ ఉనికికోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుంట నక్కలాగా కెసిఆర్ దగ్గర ఉండి ఆస్తులు పెంచుకున్నారని, కెసిఆర్ దగ్గరఉండి నీ కాలేజులను యూనివార్సిటీలుగా మార్చుకున్నావని, నీఅక్రమ సంపాదన గురించి ప్రతీరోజు పత్రికల్లో వచ్చేదని అలాంటి నువ్వు కూడా కడియం శ్రీహరిని అంటుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య దళితుల దగ్గర పైసలు వసూలు చేసి మాట్లాడడం సిగ్గుచేటు. నీ దగ్గర ఉన్న వారితో వీడియోలు పెట్టినంత మాత్రాన కడియం శ్రీహరికి ఇబ్బంది ఏమిలేదని నియోజకవర్గ ప్రజలు చూసుకుంటారన్నారు. ఇప్పటికైనా ఇలాంటి నిజమైన రాజకీయాలు మానుకోవాలని రాంబాబు మండిపడ్డారు. దళిత కుటుంబంలో పుట్టి దళితబందుకోసం దళితుల నుంచి డబ్బులు తీసుకున్న నీచ చరిత్ర నీది కాదా అంటూ ఆరోపించారు. పార్టీ పదవులకు రేట్లు పెట్టి అమ్ముకుంది వాస్తవం కాదా అంటూ ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి దొంగచాటుగా ఢిల్లీ పెద్దలను కలవడానికి ప్రయత్నం చేస్తే కనీసం అపాయింట్మెంట్ కూడా దొరకని నువ్వు కడియంపై విమర్శలు చేయడం పట్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారని అయన ఆరోపించారు. రాజయ్య ఎమ్మెల్యే కాకముందు నీ అస్తులు ఎన్ని.. ప్రస్తుతం ఉన్న నీ ఆస్తులు ఎన్ని అనే దానిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. యేడాదిలోనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్గన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి కోరకు 750కోట్ల నిధులు తెచ్చాడన్నారు. ఇకపై ఎమ్మెల్యే కడియంపై విమర్శలు చేస్తే గ్రామాల్లో తిరగనివ్వబోమని అయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండలఅధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మన్‌సాన్‌పల్లి లింగాజీ, బోనాసి క్రాంతికుమార్, కావటి భాస్కర్ యాదవ్, ఎండీ బాషుమియా, మందరమేష్, గొరిగెరవి, తాటికొండ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఈనెల 28న నిరుద్యోగ యువతకు జాబ్‌మేళ

*జనగామ, జనవరి 24 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో హైదరాబాదుకు సంబంధించిన జ్యోతిఎంటర్ప్రైజెస్, ఇన్స్టాల్ ఆర్వోవాటర్ ప్లాంట్ ప్యూరిఫైయర్స్/ మెయింటెనెన్స్‌కు సంబంధించి ప్రైవేట్ సెక్టార్‌లో 20పోస్టులకు జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. ఈనెల 28వ తేదీ, మంగళవారం ఉదయం 10:30 గంటలకు పదవతరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీపాసైన వారు, 18 నుంచి 35 సంవత్సరంల లోపు వయస్సుగల యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనాలన్నారు. అనుభవంలేని వారు, ఆర్వోప్లాంట్‌లలో ఒకటి నుంచి రెండు సంవత్సరముల అనుభవం ఉన్నవారు అర్హులన్నారు. ద్విచక్రవాహనము (మోటార్ సైకిల్) నడపగలిగి ఉండాలని, ఈ పోస్టులకు 18వేలు నుంచి 20వేలు వేతనం పొందడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన వారు తమబయోడేటా లేదా రెస్యూమ్‌లతోపాటు విద్యార్హత సర్టిఫికెట్స్, జిరాక్స్‌కాపీలతో కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధికల్పన కార్యాలయం, ఎస్8, కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగే జాబుమేళకు హాజరు కావలసిందిగా కోరారు. ఇతర వివరాల కొరకు మొబైల్ నెంబర్ 7995430401 / 9502816498 లను సంప్రదించాలన్నారు.

# ఆన్‌లైన్ డేటా నమోదు ప్రక్రియ ఎంతో కీలకం

### - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*జఫర్‌గడ్, జనవరి 24 ప్రభాతవార్త :*

ఆన్‌లైన్ డేటానమోదు ప్రక్రియ ఎంతో కీలకం అని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం జాఫర్గడ్ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయాల్లో కొనసాగుతోన్న రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల ఆన్లైన్ డేటానమోదు తీరును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో వచ్చిన ప్రతిదరఖాస్తు వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అర్హులకు ఈసంక్షేమ పథకాలను అందించేందుకు గాను సదరు దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేయడం ఎంతో కీలకమని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వివరాలను ఆన్లైన్ లో సంక్షిప్తం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఎంపిడిఓలు విజయ శ్రీ, సుమన్, తహసీల్దార్‌లు వెంకటేశ్వర్లు, శంకరయ్య, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## -కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్

నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రజాపాలన నిలుస్తుందని 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు




భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధి జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అధైర్యపడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రెండు లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళల ఉచిత ఆర్టీసి ప్రయాణం, గ్యాస్‌సిలెండర్లు, 500లకే అందిస్తామని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, ఆర్‌పి చింతల మౌనిక, టిపిఎస్ సంధ్యారాణి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధూకర్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి, అందె రంజిత్, కొలువుల పవన్, కొలువుల శివ పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో ఆర్టీసి కార్మికుల నిరసన

నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త

విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేయాలని, ఆర్టీసీలకు నిధులు,




సబ్సిడీ పెంచి విద్యుత్ బస్సులు కొని నడపాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన బ్యాడ్జీలు దరిస్తూ నర్సంపేట డిపోలో కార్మికులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి ఓరుగంటి కొమ్మాలు, బి.వెంకన్న, వెంకటేశ్వర్లు, రవి, సంతోష్, యాదయ్య, పరిలాల్, సదయ్య, స్టాఫ్ అండ్ వర్కర్స్, ఫెడరేషన్ నర్సంపేట డిపో కమిటి పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఎనీమియా ముక్త్ భారత్

నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త

మండలంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం రక్తపరీక్షలు నిర్వహించారు. ఏనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం(అర్‌బిఎస్‌కే) ద్వారా హిమోగ్లోబిన్ శాతం తెలుసుకొనుటకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే నర్సంపేట మెడికల్ ఆఫీసర్ డా.వి.భవిత, డా.పి.స్వర్ణలత, ఫార్మసిస్టు వి.స్మిత, ఎఎన్‌ఎం జులేఖ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.సునిత, పాఠశాల ఏఎన్‌ఎం కే.జ్యోతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. బాలికల్లో రక్తహీనత గుర్తించిన వారికి ఐరల్, ఫోలిక్ ఆసిడ్ మందులు అందించారు.



# నర్సంపేట డిపోలో ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు

## -డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి

నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త

డ్రైవర్స్ డే సందర్భంగా నర్సంపేట డిపో ఆవరణంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి డ్రైవర్లకు గులాభీ పుష్పాలు, అరటిపండ్లు అందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సంపేట పాఠశాల విద్యార్థిని



విద్యార్థులు, డిపో ఉద్యోగులతో కలిసి పట్టణంలో సేఫ్ డ్రైవింగ్ సేవ్ లైవ్ అనే నినాదాలు చేసుకుంటూ ప్లకార్డులతో రోడ్డు మీద వెళ్లే వాహన డ్రైవర్లకు గులాబీ పుష్పాలు అందించుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిపో ఆవరణ కార్యక్రమంలో రోడ్డు భద్రతా నియమాలు అందులో డ్రైవర్ల పాత్ర అనే అంశం మీద వ్యాసరచన పోటీలు, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్స్‌ల్యాండ్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఎంఎఫ్ ప్రభాకర్, సూపర్‌వైజర్లు సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఆఫీస్ స్టాఫ్ ఉద్యోగులు వెంకటేశ్వర్లు, బండి బాబు, రవీందర్, శశిధర్, సాంబయ్య, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే గ్రామ సభలు

## -ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త

స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధి పొందడం కోసమే గ్రామ సభల పేరిట ఆర్భాటం చేస్తుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) యువజన ముఖ్య కార్యకర్తల సమావేశం ఈర్ల రాజు అధ్యక్షతన స్థానిక నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఆరు గ్యారంటీల అమలు అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలుకు పూనుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హులైన పేదలకు ఇండ్లు స్థలాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా మారిందని మరోవైపు పేదలకు చెందాల్సిన వివిధ రకాల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతూ రియాల్టర్ల అమ్మకాలకు, కొనుగోళ్లకు పాల్పడుతున్న పట్టించుకునే నాథుడే లేడన్నారు. పైగా ప్రభుత్వ భూమి రక్షించాల్సిన అధికార పార్టీ నాయకత్వమే కాపాడాలని ప్రకటనలు గుప్పించడం చోద్యంగా ఉందన్నారు. గ్రామ సభలలో లబ్ధిదారుల జాబితాను గుర్తించి పథకాలను వర్తింప చేయాల్సింది పోయి కేవలం ప్రచార సభలుగా మార్చి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అధికార పార్టీ, నిరసనల పేరుతో ఉనికిని కాపాడుకునేందుకు టిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తున్నాయని, ఈ క్రమంలో అసలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా చిత్తశుద్ధితో ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచి ప్రజాపాలనగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. లేకపోతే ప్రజాపోరాటాలు తప్పవని భూకబ్జాలకు వ్యతిరేకంగా భూ పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల యాకయ్య, మోటం సురేష్, బండారు మల్లేష్, బంగారి సందీప్, కనుబాల సతీష్, కాజామియా రాజు, శివ, వెంకన్న, ముత్తయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం

నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి వారి సహకారంతో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ




సందర్భంగా స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదురించే స్థాయికి ఎదిగి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్న చూపు చూస్తున్నారు. అంతే కాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భృణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తర్వాత అనేక అంక్షలు విధించి వివక్షతకు గురి చేస్తున్నారని వాటిని నిర్మూలించి, సమాజం ఆడపిల్లలు ఎదుర్కొనే అసమానతల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి భారత దేశంలో ప్రతి సంవత్సరం 2008 సంవత్సరం నుండి జనవరి 24న నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఆడపిల్లలు ఆపదలు సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే చైల్డ్‌లైన్ 1098, పోలీస్ 100, టోల్‌ఫ్రీ నెంబర్స్‌కి సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందవచ్చునని తెలిపారు. బాలల అక్రమ రవాణాపై అవగాహన కలిగి అపరిచిత వ్యక్తుల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి సుశీల, ఉపాధ్యాయ సిబ్బంది నిర్మల, అరుణకుమారి, వాణి, రాధిక, సుజాత, స్వరూప, శ్రీలత, దివ్య, షహనాజ్, షౌరి, అసంతీనా, వ్యాయమ ఉపాధ్యాయులు స్వామి, బాలబాలికలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన నాంపల్లి కృష్ణవేణి(28) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం తుదిశ్వాత విడిచారు. ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ మండల యూత్ యువ నాయకులు కంది కృష్ణ చైతన్యరెడ్డి మృతురాలి ప్రార్ధీవదేశానికి పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి బషీర్, ఉపాధ్యక్షులు పోలెపల్లి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మేకల సదానందం, నాంపల్లి మల్లయ్య, సమ్మయ్య, నాంపల్లి వీరయ్య, కొమురయ్య, మంచిగా రాములు, దొనికల చంద్రమౌళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# ముఖ్యమంత్రితో మాట్లాడి గుడిసె వాసులకు పట్టాలి ఇప్పిస్తా

**భగత్ సింగ్ కాలనీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం**

**బీదలకే ముందుగా ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*భూపాల్ పల్లి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ కాలనీలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నిరుపేదలకు ముఖ్యమంత్రితో మాట్లాడి పట్టాలు ఇచ్చేందుకు సహకరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్వే నంబర్ 280 లో ఎర్ర చెరువులో సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటున్న భగత్ సింగ్ కాలనీ ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు లతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అంతకంటే ముందు కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుకు కాలనీవాసులు ఘనస్వాగతం పలికారు. భగత్



సింగ్ కాలనీలో రూ.2 లక్షల రూపాయలతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏర్పాటుచేసిన బోరును స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం కాలనీ ఆవరణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు నేను కలిసి ముఖ్యమంత్రి కి భగత్ సింగ్ కాలనీ విషయాలపై చర్చించి భగత్ సింగ్ కాలనీ వాసులకు హక్కు పత్రాలు ఇప్పించే విధంగా నా వంతుగా సహకరిస్తానని అన్నారు. అంతేకాకుండా భగత్ సింగ్ కాలంలో నిరుపేద ,బిక్కి బీదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యతను కల్పిస్తామన్నారు. ఎన్నికల ముందు సిపిఐ ఏఐటియుసి కొమురయ్య భవన్ లో ఏర్పాటు చేసిన మీటింగ్లో ఇచ్చిన మాట ప్రకారం ఓటు వేసి నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటాని గుడిసె వాసుల సమస్యలపై మౌలికమైన వసతులను తప్పకుండా నా వంతుగా ఏర్పాటు చేస్తానని అన్నారు. రాష్ట్రంలో సిపిఐ సహకారంతో రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని అందులో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గం నుండి కమ్యూనిస్టుల సపోర్టుతోనే ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందని వివరించారు. మీరు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసినందుకు మీకు పాలకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని నియోజకవర్గ తప్పితే హైదరాబాద్ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి నియోజకవర్గ అభివృద్ధి పైనే ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, పనాసా ప్రసాద్ మామిడాల సమ్మిరెడ్డి, పైళ్ల శాంతి కుమార్, సొత్తుకు ప్రవీణ్ కుమార్, క్యాతగరాజు సతీష్, కొరిమి సుగుణ, సిపిఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమోళి, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తోట రామచందర్, జి శ్రీనివాస్ ఆసిఫ్ పాషా, తాళ్ల పోషం భగత్ సింగ్ కాలనీవాసులు సుమారు 1500 మంది పాల్గొన్నారు.

## రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను తక్షణమే విడుదల చేయాలి

**టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు చావ రవి**

*భూపాలపల్లి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త*

గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మొగుళ్ళపల్లి, చిట్యాల మండలాల్లోని వివిధ పాఠశాలను సందర్శించిన చావ రవి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఒ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఒ, అన్ని మండలాలకు ఎంఈఒ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఆరేళ్ళలో ఆదర్శవంతమైన పనితీరు కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో జిల్లా అధ్యక్షుడు నక్కా తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి,గ్లోరి రాణి ,వెంకన్న, యుగెందర్,అనిల్, సదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఐఎన్‌టియుసి చొరవతో వెబ్ కౌన్సిలింగ్ వాయిదా

*కోల్ బెల్ట్, జనవరి 24, ప్రభాతవార్త*

సింగరేణి కంపెనీలో 2016 మరియు 2017లో అపాయింట్మెంట్ అయినా జేఎంఈటి లకు 2023 మార్చి మరియు సెప్టెంబర్ లో ఇవ్వాల్సిన దాదాపు 400 వరకు ఓవర్ మెన్ ప్రమోషన్లను ఇవ్వకుండా కేవలం 160 ప్రమోషన్లనే ఇస్తూ, యాజమాన్యం ఈనెల 14వ తేదీన వెబ్ కౌన్సిలింగ్ తేదీని జారీ చేయడం జరిగింది. ఈ విషయాన్ని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగింది. దీనికి వారు వెంటనే స్పందిస్తూ యాజమాన్యంతో చర్చించి వాస్తవాలను వివరించి ఓవర్ మెన్ ఖాళీలను పూర్తిగా నింపాలని యాజమాన్యాన్ని కోరారు. యాజమాన్యం వెంటనే స్పందిస్తూ వెబ్ కౌన్సిలింగ్ ను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఆడం రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాజేందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు రత్నం సమ్మిరెడ్డి, వేణుగోపాల్, బ్రాంచ్ సెక్రటరీలు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్ ద్రి. రమేష్ లు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్మికుల ఎంపిక

*కోల్ బెల్ట్, జనవరి 24, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో ఉత్తమ కార్మికులను ఎంపిక చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుందని పర్సనల్ మేనేజర్ మారుతి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా 12 మంది కార్మికులను ఉత్తమ ఉద్యోగులుగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు కేటీకే ఒకటి నుండి రామ్ శెట్టి వెంకటేశ్వరరావు కంచర్ల కొమురయ్య, కేటీకే 5 నుండి అయ్యగారి శశిధర్ , కాపు చంద్రశేఖర్, కేటీకే ఆరవగని నుండి కాస వేణు , దాసరి శ్రీనివాస్ , కేటీకే త్రీ ఓ సి అండర్ గ్రౌండ్ మార్గం సురేందర్, గుర్రపు మల్లేష్, కేటికే ఓసి టు కస్తూరి సుదర్శన్, పురుషోత్తం రావు, ఓ సి త్రీ లో సదయ్య ,బాపురావు లకు భూపాలపల్లి ఏరియా జీఎం ఉత్తమ కార్మికుల ఎంపికైన సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరుగుతుందని వెల్లడించారు.

## 24 వార్డులో లబ్ధిదారుల ఎంపిక

*భూపాలపల్లి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త*

24వ వార్డ్ లో ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, లబ్ధిదారుల వివరాలను వార్డు సమావేశంలో ప్రకటించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ శీరుప అనిల్, కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఇర్ఫాన్, యూత్ జిల్లా నాయకులు ఉప్పు గల కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెవి అశోక్ గౌడ్, మొహమ్మద్ సాబీర్ ఖాన్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నేటి చండీయాగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఆలయ చైర్మన్ రత్నాకర్ రెడ్డి**

*చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త :*



మండలం లోని నవాబుపేట శివాలయం వద్ద మహా చండీ హోమం యాగం, కుంకుమార్చన కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుందని అర్చకులు రఘునందన్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం శివాలయం వద్ద ఏర్పాట్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజల క్షేమం కోరుతూ , పాడి పంటలతో గ్రామం విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ చండీయాగం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శివుడి, ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మోత్కూరి నరేష్, సర్వ శరత్, తీగల నాగరాజు, బొమ్మ శరత్, అనగానీ రాజయ్య, పర్లపల్లి ఓదెలు, కలికోట రాజయ్య, దానవేమి ప్రవీణ్, రణధీర్, కోశాధికారి రాఘవరెడ్డి గ్రామస్తులు ఉన్నారు.

## టీఎన్జీఓ జయశంకర్ భూపాలపల్లి జిల్లా 2025 డైరీ ఆవిష్కరణ

*ప్రభాతవార్త , జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*



హైదరాబాదులోని నాంపల్లి లో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సభా అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు బూరుగు రవి కుమార్ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ చేతుల మీదుగా భూపాలపల్లి జిల్లా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు జేసీ చైర్మన్ మారం జగదీష్ మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన నిలిచే సంఘమని ఉద్యోగ సమస్యలను ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నామని త్వరలోనే ఉద్యోగులు అందరూ శుభవార్తలో వింటారని ఈ వచ్చే వారంలో సీఎం గారి తోటి కూడా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఉద్యోగ సమస్యల పరిష్కారానికై అడుగులు వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ముజీబ్ అన్న గారు మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం అంటే ఒక పోరాట పోరాటాలతో ఏర్పడ్డ సంఘం అని ఉద్యోగుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తూ ఉంటామని ఉద్యోగుల సమస్యలు మారం జగదీష్ అన్న గారి ఆధ్వర్యంలో త్వరలోనే అన్ని ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ , కస్తూరి వెంకటేశ్వర్, రాష్ట్ర ట్రెజరర్ రామినేని శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ , భూపాలపల్లి జిల్లా సెక్రెటరీ దశరథ రామారావు, రాష్ట్ర బాధ్యులు హరికృష్ణ, జ్ఞానేశ్వర్ సింగ్, షఫీ అహ్మద్ , జిల్లా ట్రెజరర్ అన్వర్ , జిల్లా మోతే వేణు, మురళీధర్ రెడ్డి, శ్రీదేవి, రాష్ట్ర మరియు జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

**-సద్దిమూట పథకం, మిర్చి కొనుగోలు ప్రారంభం**





మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి24,ప్రభాతవార్త:

రాష్ట్రంలో పేద ప్రజల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌లు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో రూ.5లకే సద్దిమూట కార్యక్రమాన్ని, నూతన మిర్చి కొనుగోలును ప్రారంభించారు. అనంతరం మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్రంలో రైతులకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మధ్యాహ్న సమయంలో వారి ఆకలి తీర్చే విధంగా సద్దిమూట పథకం ఎంతగానో తొడ్పడుతుందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఎవరు కూడా భోజనాన్ని వృధా చేయవద్దన్నారు. రైతులు పండించిన పంటలకు మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మార్కెట్ సెక్రటరీ షంషీర్, కమిటి పాలకమండలి, వ్యవసాయ మార్కెట్ సూపర్‌వైజర్ సంగ రమేష్, అరుణ్‌కుమార్, రవియాదవ్, రైతులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహా ఏర్పాటుకు భూమిపూజ

**-బిసిలు ఐక్యతగా ఉంటే రాజ్యాధికారం సాధ్యం**

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్,నవంబర్24,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని కురవి గేట్ ప్రాంగాణంలో ఏర్పాటు చేసే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. వారు స్వతంత్ర్య సంగ్రామంలో అనేక పోరాటాలు చేశారని వారి సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ కేవలం గౌడ కులస్థులకే కాకుండా యావత్ భారతదేశానికి ఆదర్శనీయమని కొనియాడారు. పేద ప్రజల కోసం విరోచిత పోరాటం చేసి గొప్ప పోరాట యోధుడని సర్వాయి పాపన్న నేటి తరానికి నిదర్శమన్నారు. గౌడకులస్థులు అగ్రభాగాన నిలువాలని, రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. విగ్రహాన్ని త్వరితగతిన పూర్తిచేసి సర్వాయి పాపన్నగౌడ్ వారసులు అని అనిపించుకోవాలన్నారు. బిసిలు ఐక్యంగా ఉంటే సిఎం పదివినైనా సాదించవచ్చన్నారు. బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి బిసి కులగణన పూర్తి అయిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలనే ఉద్ధేశ్యంతోనే బిసి గణన చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేను, ఎమ్మెల్సీని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట వెంకన్నగౌడ్, బిక్కి వెంకటేశ్వర్లుగౌడ్, చిత్తనూరి శ్రీనివాస్‌గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్‌గౌడ్, గునిగంటి జగన్ గౌడ్, గౌడకులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేత

మహబూబాబాద్ టౌన్,జనవరి24,ప్రభాతవార్త:

జిల్లాలో మూడవ రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా జనవరి 25 నుండి ఫిబ్రవరి 20 వరకు రైల్వే అండర్ బ్రిడ్జిని మూసివేయనున్నారు. దీంతో వాహనదారులు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి స్టేషన్ ఇటు ప్రక్క నుండి అటు ప్రక్కకు వెళ్లేవారు గమనించగలరు.



## జాతర పనులకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

కురవి,జనవరి24,ప్రభాతవార్త:



భద్రకాళి సమేత వీరభద్రస్వామి జాతర సందర్భంగా శుక్రవారం ఆలయ పరిసరాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ పరిశీలించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతరకు సంబందించిన అన్ని ఏర్పాట్లు వారం రోజుల ముందుగానే పూర్తి చేయాలన్నారు. జాతరను విజయవంతం చేసేందుకు ఇప్పటి నుండే అధికారులు కృషిచేయాలని అన్నారు. వారి వెంట అంబటి వీరభద్రరావు, కాలం రవీందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, చిన్నం గణేష్, నాయకులు నారాయణ రాజేంద్రకుమార్, శరత్, వీరభద్రం, వీరన్న తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్,జనవరి24,ప్రభాతవార్త:



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ జీబ్రాక్రాసింగ్‌ను వినియోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరించాలని, వాహనాలను ఓవర్‌టేక్ చేయరాదని, సీటు బెల్ట్, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్,జనవరి24,ప్రభాతవార్త:



వరంగల్ డిప్యూటి కమిషనర్ అంజన్‌రావు, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్‌ల ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేవ్లతండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. సారాయి, బెల్లం రవాణా చేస్తున్న భూక్య రవిని అదుపులోకి తీసుకొని టివిఎస్ ఎక్స్‌ఎల్ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసి తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. అతని నుండి 5లీటర్ల సారాయి, 30కిలోల బెల్లాన్ని స్వాదీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐ చిరంజీవి, ఎస్సై మౌనిక, సిబ్బంది పొల్గొన్నారు.







## హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్ టౌన్,జనవరి24,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో సమయ పాలన పాటించని గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, డిప్యూటి డైరెక్టర్ దిలీప్‌కుమార్‌లను కలసి సంబందిత వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందులో చదువుకునే పేద పిల్లలకు అనేక పథకాలు అందిస్తే వాటిని విద్యార్థులకు చేరకుండా వార్డెన్‌లు పక్కదారి పట్టిస్తున్నారన్నారు. పట్టణంలోని స్థానిక గిరిజన సంక్షేమశాఖ బాలుర వసతిగృహం వార్డెన్ సమయ పాలన పాటించకుండా ఎక్కడో ఉండి తన సొంత కార్యకలాపాలు చేసుకుంటున్నాడని ఆరోపించారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హతిరాంనాయక్, హరినాయక్‌లు ఉన్నారు.

## వ్యాపార రంగంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలి

**-డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,జనవరి24,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగంపై ఆశలు పెట్టుకోకుండా స్వయంకృషితో వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటికేంద్రంలో సోమ కృష్ణయ్య సన్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ మహేశ్వరి సాయి కిరణ్ ట్రేడర్స్‌ను వరంగల్ మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వయం కృషితో ఎదిగి తొటివారికి ఉపాధి కల్పించే స్థాకి చేరుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై నమ్మకం పెట్టుకొన్ని సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్లి రఘువీరారెడ్డి, యుగంధర్‌రెడ్డి, తాజుద్దిన్, రవినాయక్, అఫ్జల్, రాంలాల్, అంబరీష, అశోక్, వెంకటరెడ్డి, నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25న ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

మహబూబాబాద్ టౌన్,జనవరి24,ప్రభాతవార్త:



ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గాంధీభవన్‌లో ఈనెల 25న జరుగుతుందని ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. జాతీయ ఆదివాసి వైస్‌చైర్మన్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కోఆర్డినేటర్‌లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**-మాజీ ఎంపి సురేందర్‌రెడ్డి**

మరిపెడ,జనవరి24,ప్రభాతవార్త:

డోర్నకల్ నియోజకవ్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వరంగల్ మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని రామాలయంలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పార్టీ సీనియర్ నాయకులు వరదరాజేశ్వర, యువ నాయకులు నూకల అభినవ్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, రంగారెడ్డి, రాంలాల్, అంబరీష, అశోక్, అఫ్జల్, సుందర్ పాల్గొన్నారు.

# బాలికల శ్రేయస్సుకు పాటుపడాలి

తొర్రూరు,జనవరి 24,ప్రభాతవార్త

బాలికల శ్రేయస్సుకు అందరూ పాటుపడాలని బాలల హక్కుల పరిరక్షణ ఫోరం జిల్లా అధ్యక్షుడు దొనికెన కుమారస్వామి తెలపారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని బాలల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకులంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ నవసమాజ ఆడపిల్లలను చదివించంతో పాటు, వారి రక్షణకు సమాజం కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఆడపిల్లలు, మహిళలు కష్టం కలిగితే




108,100కు సమాచారం అందించాలని సూచించారు. బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు నేరమని, వీటిని ప్రోత్సహించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. లయన్స్ డాక్టర్ శారద మాట్లాడుతూ గర్భస్థ పిండ నిర్ధారణ చట్టం అమలులో ఉన్నప్పటికీ పుట్టబోయేది ఆడబిడ్డ అని తెలియగానే గర్భస్రావం చేయించడం ఇప్పటికీ కొనసాగడం దురదృష్టకరమన్నారు. డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శృతి లు మాట్లాడుతూ కిశోర బాలికల్లో రక్తహీనత సమస్యగా మారిందని, దానికి పోషకాహారం తీసుకోవడమే పరిష్కారం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సముచిత స్థానం కల్పించాలని పిసిసికి వినతి

నెల్లికుదురు,జనవరి 24, ప్రభాతవార్త



పార్టీలో క్రియాశీలకంగా వినయ, విదేయతతో పనిచేస్తున్న తనను గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరుతూ శుక్రవారం హైద్రాబాద్ గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను మర్యాధ పూర్వకంగా కలుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి శాలువాతో సన్మానించినట్లు తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర కోఆర్డినేటర్, మండలంలోని నైనాల గ్రామ మాజీ ఎంపిటీసి పెరుమాండ్ల గుట్టయ్యాగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా చరవాణిలో ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ...త్వరలో కాంగ్రేస్ పార్టీలో పార్టీ పరంగా చేపట్టబోతున్న ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీలోగానీ, నామినేటెడ్ పదవుల్లో కానీ అవకాశం కల్పించాలని కోరామని, స్పందించిన పిసిసి అద్యక్షులు కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, తప్పకుండా కృషిచేస్తామని తెలిపినట్లు తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు,జనవరి24,ప్రభాతవార్త



మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన గుడిసె వెంకటేశం ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. సిఎం సహాయనిధి కింద ధరఖాస్తు చేసుకోగామ్మెల్సీ సత్యవతిరాథోడ్ ఆదేశాలతో మండల బిఆర్‌ఎస్ నాయకులు వెంకటేశం ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. బొమ్మకంటి వెంకట్‌గౌడ్, సోమన్న, సైదులు, వెంకటేష్, వెంకన్న, రామచంద్రయ్య, నర్సయ్య, శ్రీనివాస్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ఇనుగుర్తి,జనవరి 24, ప్రభాతవార్త

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను స్థానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ గంట సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, మామిడి జనార్ధన్, మలిశెట్టి శ్యాము, సూర్యనాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పెంచిన పన్నులు తగ్గించాలి

తొర్రూరు,జనవరి 24,ప్రభాతవార్త



పెంచిన ఆస్తి పన్నులను వెంటనే తగ్గించాలని కోరుతూ ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ మంగళంపల్లి రాంచంద్రయ్య, మున్సిపాలిటీ కమిషనర్ శాంతికుమార్‌లకు శుక్రవారం ఛాంబర్ ఆఫ్‌కామర్స్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో గతంలో కన్న గృహ, గృహేతరా, ఇతర పన్నులు పెంచారని, ఏ ప్రకారం పన్నులు పెంచారో అధికారులు వివరించాలని కొన్ని చోట్ల పెంచిన పన్నులు సవరణ చేశారని అన్నారు. మాములు గృహానికి లక్ష రూపాయలు పన్ను విధింపు జరిగిందని చెప్పారు. అధిక పన్ను విధింపు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెంచిన పనులను తగ్గించాలన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారని అన్నారు. సంఘం ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ చక్రపాణి, చలువాది సత్యనారాయణ, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ వివిధ వ్యాపార ప్రతినిధులు, మున్సిపాలిటీ పాలకవర్గం పాల్గొన్నారు.

## ఘనంగా వద్దిరాజు రవిచంద్ర జన్మధిన వేడుక

ఇనుగుర్తి,జనవరి 24, ప్రభాతవార్త



బిఆర్‌ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజు వేడుకను పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్లో కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంపిణీ, వృద్దులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం అనంతలక్ష్మి నరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, పింగిళి శ్రీనివాస్, మామిడి శోభన్, జాటోతు హరిచంద్, గండు నాగన్న, మలిశెట్టి రవి, వెంకన్న, మంగ్యానాయక్, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

నెల్లికుదురు,జనవరి 24, ప్రభాతవార్త



మండల ంలోని రాజులకొత్తపల్లి గ్రామంలో ప్రగతి పొదుపుసంఘం సభ్యురాలు బూర రేణుక(37) మృతి చెందడంతో, కుటుంబానికి ఆర్థిక సహాయంగా ప్రగతి సేవాసమితీ వ్యవస్థాపకులు జాన్ మృతురాలు ఇంటి వద్ద రూ. 2వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ప్రగతి సేవసమితీ తొర్రూరు క్లస్టర్ మేనెజర్ చెడుపాక వెంకన్న, తొర్రూరు క్లసర్ కోఆర్డీనేటర్ ఐ పరుశరాములు, కోఆర్డీనేటర్లు సంధ్య, మృతురాలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### ఎంపీడీవో మాధవి

నర్సింహులపేట,ప్రభాతవార్త



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎంపీడీవో మాధవి అన్నారు శుక్రవారం మండలంలోని కొమ్మలవంచ పెద్ద నాగారం స్టేజి గోల్ బోడక తండా వస్త్రం తండాలో ఏర్పాటుచేసిన గ్రామసభల్లో ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు రామ్మోహన్ రావు వినయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని కేవలం గ్రామ సభలో చదివినవే నిజమైన లబ్దాలు కావని అర్హత ఉంటే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సంక్షేమ పథకాలు విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని సంక్షేమ పథకాలు అనేది నిత్యం కొనసాగుతాయని వారు అన్నార. రావు, ఎంపీఓ కిన్నెర యాకయ్య ఆర్ ఐ అఖిల్ పంచాయతీ కార్యదర్శులు వినోద్ సుధాకర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## వద్దిరాజు రవిచంద్ర జన్మధిన వేడుక

నెల్లికుదురు, జనవరి 24, ప్రభాతవార్త



మండలంలోని రామన్నగూడెం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మధిన వేడుకను పురష్కరించుకుని, అసంఘం జిల్లా కోశాధికారి యాసం రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొనగా జన్మధిన కేక్‌ను కట్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు కులంలో పుట్టి రాజ్యసభ సభ్యులుగా ఉండటం కులానికే గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యాసం రమేష్, గ్రామ మున్నూరుకాపు సంఘం అద్యక్షులు కనుకం కిష్టయ్య, గాండ్ల రాజు, ఆకుతోట రాజ్‌కుమార్, రావుల సతీష్, కనుకం వీరయ్య, కనుకం శ్రీను, గాండ్ల సుధాకర్, ఆది వెంకన్న, ఆకుతోట ఉప్పలయ్య, కోవిశెట్టి వెంకటేశ్వర్లు, కనుకం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖలో పట్టుబడిన వాహనాల వేలం

తొర్రూరు,జనవరి 24,ప్రభాతవార్త

ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 28న పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వమించనున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ ఏఈఎస్, తొర్రూరు స్టేషన్ ఇన్చార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూరింటెండెంట్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు వాహనాల బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 28 ఉదయం 8 గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో 50 శాతం డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముగిసిన గ్రామసభలు

చిన్నగూడూరు,జనవరి24,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలకై ఈ నెల 21న చేపట్టిన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజు మండలకేంద్రంతో పాటు జయ్యారం గ్రామంలో గ్రామ సభలు జరిగాయి. చిన్నగూడూరు గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందరికి రాలేదంటూ ప్రజలు అధికారులను నిలదీశారు. అదేవిధంగా జయ్యారం గ్రామంలో కూడా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారితో పాటు, మండల అభివృద్ధి అధికారి, తహాశీల్దారు, ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




## పాకాలవాగుకు మొసళ్ల తాకిడి

### రైతులకు పొంచి ఉన్న ప్రమాదం

*గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త*

ప్రసిద్ధ పర్యాటక ప్రాంతంగా ఉన్న పాకాల చెరువులో ఉండాల్సిన మొసళ్ళ ఇటీవలి కొన్ని సంవత్సరాలుగా పాకాల వాగులో దర్శనమిస్తున్నాయి. ఖానాపురం మండలం నుండి గూడూరు మండలం వరకు వాగు పరీవాహక ప్రాంతంలో ఈ మొసళ్ల కనిపిస్తున్నాయి. ప్రధానంగా గూడూరు మండలంలోని అటు రాములుతండా శివారు ప్రాంతం నుండి ఇటు తీగలవేణి వరకు గడచిన నాలుగైదేళ్లలో అనేకసార్లు అనేక చోట్ల పాకాల వాగు ఒడ్డున రైతులు ఈ మొసళ్లను గుర్తించారు. అలా వాగు నుండి బయటకొచ్చి కనిపించిన మొసళ్లను ఇప్పటి వరకు రెండు సార్లు బంధించి తిరిగి పాకాల సరస్సులో వదిలారు. వర్షాకాలంలో పాకాల చెరువు మత్తడి పోయడం, పాకాల వాగు కూడా ఉధృతంగా ప్రవహించడం వంటి సందర్భాల్లో చెరువు నుండి బయటకొస్తున్న మొసళ్ళ వాగులో కొట్టుకురావడం ఇటీవల సాధారణంగా మారిందంటున్నారు. వాగు ఉధృతి తీవ్రంగా ఉన్నన్ని రోజులు కనబడని మొసళ్ల వాగు కొంత తగ్గిన తర్వాత అవి ఒడ్డుకు చేరుతున్నాయి. గూడూరు శివారులో, ఏపూరు, బొల్లెపల్లి, నాయకపల్లి ప్రాంతాల్లో గతంలో మొసళ్ల దర్శనమివ్వగా తాజాగా ఈనెల 23న కొల్లాపురం శివారులో పాకాలవాగు ఒడ్డున ఉన్న గంగమ్మ గుడి ప్రాంగణంలో మొసలి ప్రత్యక్షమైంది. మొసలిని గమనించిన గ్రామస్తులు దానిని బంధించే ప్రయత్నం చేసి అటవీశాఖవారికి సమాచారమందించారు. దీంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది స్థానికుల సహకారంతో నానాతంటాలు పడి మొసలిని బంధించి పాకాల చెరువుకు తరలించి చెరువులో వదిలిపెట్టారు. రెండేళ్ల క్రితం కూడా ఇదే విధంగా జరిగింది. గూడూరు శివారులో ఒకచోట వాగు ఒడ్డున మొసలిని గుర్తించిన రైతులు అటవీ అధికారులకు సమాచారమివ్వగా అప్పుడు కూడా మొసలిని బంధించి పాకాల చెరువుకు తరలించారు. వాగు పొడవునా మొసళ్ళ ఎక్కడ ప్రత్యక్షమవుతాయో తెలియని పరిస్థితిలో వాగు వెంట తమ పొలాలు సాగు చేసుకునే రైతులు ఆందోళన చెందుతున్నారు. రాత్రిపగలనక మోటార్ల వద్దకు వెళ్లే రైతులు ఒకవేళ అవసరమొచ్చి వాగులోకి దిగాల్సివస్తే వారిని మొసలి భయం వెంటాడక తప్పదంటున్నారు. వాగులో ఉండే మొసళ్ల పగటి వేళల్లో ఒడ్డుకు చేరి పరుపు బండల మీద, పొలం మడికట్లలో కనిపిస్తున్నట్లు రైతులు చెపుతున్నారు. రైతులే కాకుండా వాగులో చేపలు పట్టే మత్స్యకారులు, సరదాగా చేపలు వేటాడేవారు తప్పనిసరిగా వాగులోకి దిగుతున్నారు. అలాంటి వారికి మొసలితో ప్రమాదం పొంచి ఉండగా కొంతమంది అక్రమంగా విద్యుత్ తీగలు పెట్టి కూడా చేపలు పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న క్రమంలో దాని ద్వారా మొసళ్లకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందంటున్నారు. నిత్యం ఏదోరకంగా ప్రజావసరాలకు ఉపయోగపడే పాకాల వాగులో మొసళ్ల ఉనికిని పూర్తిస్థాయిలో గమనించేందుకు అటవీశాఖ వారు చర్యలు తీసుకోవాలని, కొల్లాపురంలో కనిపించింది కాకుండా వాగులో ఇంకా ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే మిగిలిన వాటిని కూడా బంధించి చెరువులో వదలిపెట్టాలని, పాకాల చెరువు మత్తడి పోసినా ఆ వరదలో మొసళ్లు కొట్టుకురాకుండా చూసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పాకాలవాగు పరీవాహక ప్రాంత రైతులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కూడా కోరుతున్నారు.





## గుడుంబా స్వాధీనం-నలుగురిపై కేసు

*గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మేఘ్యాతండాలో శుక్రవారం గుడుంబాదాడులు నిర్వహించినట్లు సిఐ ఎన్ భిక్షపతి తెలిపారు. దాడుల సందర్భంగా పలు ఇళ్లల్లో నిల్వ ఉంచిన 22 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యులైన నలుగురిపై కేసులు నమోదు చేసి కేసముద్రం తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా పెనుగొండ గ్రామానికి చెందిన నలమాస గోవర్ధన్ అనే వ్యక్తి బైండోవర్ నియమాలను ఉల్లంఘించిన క్రమంలో ఆయనకు కేసముద్రం తహసిల్దార్ దామోదర్ రూ.50వేలు జరిమానా విధించారని తెలిపారు. గత మే మాసంలో నాటు సారాయి అమ్ముతూ పట్టుబడిన కేసులో అతనిని అదేరోజు తహసిల్దార్ ముందు బైండోవర్ చేయగా ఆ నిబంధనలను ఉల్లంఘించి నాలుగు మాసాల క్రితం తిరిగి గుడుంబా అమ్ముతూ పట్టుబడ్డాడని సిఐ తెలిపారు. ఈక్రమంలో శుక్రవారం తహసిల్దార్ ముందు గోవర్ధన్‌ను ప్రవేశపెట్టగా జరిమానా విధించినట్లు తెలిపారు.



## ఇందిరమ్మ ధరఖాస్తులపై మళ్లీ సర్వే చేయాలి

*గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త*


ఇందిరమ్మ గృహాల కొరకు ప్రజలు చేసుకున్న ధరఖాస్తులపై తిరిగి పారదర్శకంగా సర్వే జరిపించి నిజమైన నిరుపేద లబ్దిదారులకు ఇళ్ల మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం ఆ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ శ్వేతలకు వారు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామంలో సర్వే నిర్వహణ సక్రమంగా, సమగ్రంగా చేయలేదని, అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకులు తమ అధికార బలంతో కేవలం ఒక వర్గం వారి పేర్లే జాబితాల్లో వచ్చే విధంగా చేయించుకున్నారని ఆరోపించారు. నాయకుల బంధువులకు, కుటుంబ సభ్యులకు జాబితాల్లో చోటు కల్పించారన్నారు. అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి గ్రామంలో తిరిగి ఇందిరమ్మ గృహ ధరఖాస్తులపై సర్వే చేయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొయ్యడి సైదులు, బత్తుల రమేష్, హుసేన్, దేవేందర్, అశోక్, శేఖర్, అనిల్, శ్రీకాంత్, హరీష్, రాజు, మల్లయ్య, వెంకన్న, ఉపేంద్ర, ఈశ్వరి, సునిత, రమ తదితరులు ఉన్నారు.



## మా ఇంటికి దారి చూపండి

### -కమీషనర్‌కు బాదితుడి వినతి

*నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త*



-18వ వార్డు ఆర్య సమాజ్ దగ్గరలో ఉన్న తమ ఇంటికి వెళ్లే దారిని అక్రమించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలంటూ ఇదే వార్డుకు చెందిన తడిగొప్పుల రణదీప్ స్థానిక మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశాడు. తనకు 18వ వార్డులో ఉన్న ఇంటిలో నివాసం ఉంటున్నానని మా ఇంటికి వచ్చే దారిని ఎండి మహబూబ్‌అలీ అనే వ్యక్తి దారి లేకుండా తన ఇంటి ముందు మోరిని కట్టడమే కాకుండా మోరి బయట మెట్లు కట్టి దారిని ఆక్రమించుకున్నాడని దీంతో మా ఇంటికి వెళ్లడానికి తనకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. దారి వెంట వాహనాలు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉందని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

# అక్రమ నిర్మాణాన్ని తొలగించిన బల్దియా అధికారులు

## హై కోర్టు, కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు

*జనవరి 24, ప్రభాతవార్త బాలసముద్రం :*

హనుమకొండ హంటర్ రోడ్ మెడికవర్ హాస్పిటల్ వద్ద ఉన్న శాయంపేట సర్వే నంబర్ 125/క్ లో మంద జ్యోతి, మంద కృష్ణ మరియు మంద ఇద్దయ్య అక్రమంగా నిర్మించిన కట్టడాల గురించి నంబూరి చారుమతి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కి ఇచ్చిన నివేదికను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ జోనా 261122 రోజున ఆ కట్టడాలను తీసివేయాలని ఆదేశించారు. ఆదేశించి రెండు సంవత్సరాలు అయినప్పటికీ అమలు చేయక పోవడంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అనేక నివేదికలను అందించినప్పటికీ అమలు చేయకపోవడంతో నంబూరి చారుమతి గారు జాతీయ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించారు. తాము ఇచ్చిన నోటీసులను, ఆదేశాలను వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు, మునిసిపల్ కమిషనర్ అశ్విని తానాజీ కు మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. కూల్చివేత ఆదేశాలను రద్దు చేయాలని మంద కృష్ణ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించారు. వాదనలు విన్న న్యాయస్థానం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని తెల్చి చెప్పింది కార్పొరేషన్ అధికారుల సమక్షంలో కూల్చివేతలు నేడు మంద కృష్ణ నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చి వేయడం జరిగింది.






## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

*చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త*

మండలంలోని లింగాపురం గ్రామంలో చిన్నారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డబోయిన రాజు- రమ దంపతుల కూతరు అమల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి చిర్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి మెంబర్ పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుల బానోతు లక్ష్మణ్‌నాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపిపి పురం రాంబాబు, మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూదయ్య, తప్పెట సూరయ్య, స్వామి, వెనుకతల ఇంద్రయ్య, గొట్టె శివ, తలబోయిన రాజు, తాళ్లపెల్లి స్వామి, గొట్టె ఐలయ్య, కడిదెల రాజ్‌కుమార్, తప్పెట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికా విద్యతోనే సమాజాభివృద్ధి

## ఆడపిల్లలు భవితకు సోపానం.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఆడపిల్లలు భారం కాదని భవితకు సోపానమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం, అలాగే బేటీ బచావో బేటీ పడావో పదేళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి, మిషన్‌శక్తి సామర్థ్య (మహిళా సాధికారత కేంద్రం) పోస్టర్లను ఆవిష్కరించి, జాతీయ బాలికా దినోత్సవ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రథమంగా జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని, ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళా ఉపాధ్యాయులు కనిపెట్టుకొని ఉంటున్నారని, అదేవిధంగా బాలికల రక్షణార్థం బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్, బాల్యవివాహాల నిషేధ చట్టం, వరకట్న నిషేధచట్టం, గృహహింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని, పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసేచోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతిఆడపిల్ల పుట్టుక నుంచి ఉన్నతస్థాయికి చేరుకునే వరకు ఈ చట్టాలు నిరంతరం వారికిరక్షణ కల్పించేందుకు తోడ్పాటునందిస్తాయని, ఎటువంటి ఆందోళన చెందవద్దని, మహిళలు (లేదా) బాలికలకు ఏసమస్య ఉన్నా పరిష్కరించేందుకు ఈసఖి కేంద్రాలు కృషి చేస్తున్నాయని, ఏదైనా సమస్యఉంటే 1098 సహాయక నంబర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా, అభివృద్ధికి అలాగే మహిళలతోనే అభివృద్ధికి ఎంతో వ్యత్యాసం ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలే ఉన్నారని, మహిళలతోనే అభివృద్ధిలో అయితే మరింతగా సమాజాభివృద్ధిలో చైతన్యం కలిగిస్తుందని వివరించారు. తల్లిదండ్రులు బాలలను, బాలికలను సమనత్వంతో చూడాలని, ఆడపిల్లల చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్పించవద్దని, వారికి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించి, గొప్ప స్థానంలో నిలబెట్టాలని కోరారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలు శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహిస్తున్నారని, అలాగే బాలుడు చదివితే కుటుంబం బాగుంటుందని, అదే బాలిక చదువుకుంటే సమాజం బాగుంటుందని దేశం బాగుంటుందనే నినాదాన్ని ఆనాడే మహాత్మ గాంధీ చెప్పారని వెల్లడించారు. ఆడపిల్లలు పట్టుదలతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని, ఎవరిపై కూడా ఆధార పడకుండా ఆర్థిక స్వతంత్రత కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన, ఆటల పోటీలు, తదితరాల్లో పాల్గొని, గెలిచిన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు. అంతకుముందు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు, పాడిన పాటలు, పద్యాలు, ఇచ్చిన సందేశాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అలాగే బాలికా వివాహాలు, బాల కార్మికులు, బాలికలపై లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా చట్టాలపై చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్ అవగాహన కల్పించారు. అదే విధంగా సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఆర్డీఏ వసంత, డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, డీసీపీఓ రవికాంత్, సీడీపీఓలు రమాదేవి, సత్యవతి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పలాలు అందించడం నిరంతర ప్రక్రియ

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
గణపురం చెల్పూర్ గ్రామాల్లో గ్రామసభలు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



గణపురం జనవరి 24 ప్రభాతవార్త

అభివృద్ధి పలాలు అందించడం నిరంతర ప్రక్రియ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. శుక్రవారం మండలంలోని గణపురం లో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరుకాగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పాల్గొన్నారు. చెల్పూర్ లో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్ రాహుల్ శర్మ లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు మాట్లాడుతూ జనవరి 26 నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టు లో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో సొంత స్థలం ఉన్న వారికి ఇస్తున్నట్లు తెలిపారు. తరువాతి దశలో భూమి లేని వారికి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్ డి ఓ రవి, తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ గణపురం పిఎసిఎస్ చైర్మన్ కన్నె బోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు ఉమ్మల్ల విజేందర్, ముక్కెర హేమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు సమాజంలో ఎదుగుటకు ప్రోత్సహించాలి : మంత్రి కొండా సురేఖ




వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి.

జాతీయ బాలిక దినోత్సవం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం లో నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద కలసి పాల్గొన్న మంత్రి

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

ఆడపిల్లలను ప్రోత్సహించాలని, బాలికలను సమాజంలో ఎదగనివ్వాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవం 2025, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం2025 (ఈ నెల 1 నుండి 31 వరకు) ను పురస్కరించుకొని శుక్రవారం బల్దియా పరిధి 41 వ డివిజన్ శంభుని పేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కొండ సురేఖ ప్రారంభించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డి డబ్ల్యూ ఓ రాజమణి, డి ఈ ఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎం వి ఐ జయపాల్ రెడ్డి బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేయించి, భేటీ బచావో బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడపిల్లల లింగ నిష్పత్తిని కాపాడటం వారికి విద్యను చేరువ చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం భేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చి పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బాలికలు లింగ వివక్షను అధిగమించి తమ కలలను సాధించుకునేందుకు ఈ కార్యక్రమం మెరుగైన వాతావరణాన్ని కల్పించిందని అన్నారు. బాలికలలో ఏకాగ్రత, సమన్వయం, పోటీతత్వం ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు.

అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగితేనే స్వాతంత్ర్యం వచ్చినట్టు గాంధీ తెలిపారని, నేడు అమ్మాయిలకు భద్రత అంతట కరువైందని, వయస్సుతో సంబంధం లేకుండా అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఆడ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొబైల్ ఫోన్ల వల్ల మంచి కంటే చెడు ఎక్కువ ఉందని అమ్మాయిలను సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఇష్టపడి చదివి తల్లితండ్రుల ఆశయాలను సాకారం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని మంత్రి సురేఖ అన్నారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్షయంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు.

అంతకుముందు బచావో బేటి పడావో అవగాహన ర్యాలీలో మంత్రి, కలెక్టర్ పాల్గొన్నారు. నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి, మేయర్, కలెక్టర్ లు జ్ఞప్తిక, ప్రశంసా పత్రాలను అందజేశారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల ఆరోగ్యం సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పాఠశాలల్లో అందించడంతోపాటు డైట్ చార్జీలను కూడా పెంచిందన్నారు. ఈ సంవత్సరం బాలిక భవిష్యత్తుతోపాటు సంరక్షణకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు... చిన్నతనం నుండే తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. సమాజంలో మార్పు వచ్చినప్పుడే మహిళలకు రక్షణ అని తెలిపారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లా లో రవాణా శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సమాజంలో తల్లిదండ్రులు అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. పురుషులు చేయని కొన్ని కార్యాలను మహిళలు సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు.

# ఆర్టీసీ బీసీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

జనవరి 24, ప్రభాతవార్త బాలసముద్రం :


ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీసీ బీసీ సంఘం నూతన కమిటీ ఎన్నిక గురువారం హనుమకొండలో జరిగింది. ఎన్నిక అనంతరం ఆర్టీసీ బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా ఎం సాంబయ్య, ఎన్నిక అయ్యారు. తదనంతరం కమిటీ సభ్యులు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ లను శాలువాలు బొకేలతో సన్మానించారు. అనంతరం బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ బీసీ సంఘం క్యాలెండర్ ను వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో బీసీల సంఖ్య మేజర్ గా ఉందని ఆర్టీసీని కాపాడవలసిన బాధ్యత మీదేనని, క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా బీసీ సంగం నాయకులను కార్మికుల ఉద్దేశించి అన్నారు. మహాలక్ష్మి పథకం విజయవంతానికి మీ పూర్తి సహాయ సహకారాలు అందించి, ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) మాధవరావు లతోపాటు రీజియన్ లోని 9 డిపోల డిపో మేనేజర్లు వంగల మోహన్రావు, ధరమ్ సింగ్, జ్యోత్స్న, రవిచంద్ర, శివ ప్రసాద్, ప్రసూన లక్ష్మి, పద్మావతి, స్వాతి, అమంచ ఇందు, ఆర్టీసీ వరంగల్ పిఓ అర్పిత, ఏవో రవీందర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంగం వరంగల్ ఆర్టీసీ రీజినల్ కార్యదర్శి ఎం. సాంబయ్య, అధ్యక్షుడు శివరాత్రి దుర్గయ్య. వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు శ్రీనివాస్, శ్రీధర్, హనుమకొండ డిపో కమిటీ చీఫ్ అడ్వైజర్ బి ఎన్ చారి, హనుమకొండ డిపో సెక్రటరీ అంజలీదేవి, శిరీష వర్కింగ్ ప్రెసిడెంట్ విమలాకర్, రమేష్, హనుమకొండ డిపో గౌరవ అద్యక్షులు బనుక సిద్దిరాజు యాదవ్, కోటయ్య తదితరులతో పాటు 20 మంది బీసీ సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు.



# మంచు కురిసే వేళలో....

( పరకాల ప్రభాత వార్త )

రోజు రోజుకు చలి పంజా విసురుతోంది. ఉష్ణోగ్రతలు తగ్గిపోయి మంచు దుప్పటి కమ్మేస్తున్నాయి. ఉదయం 7.30 దాటుతున్నా భానుడి(సూర్యుడి ) జాడ లేకుండా పోతోంది. శుక్రవారం పరకాల పట్టణాన్ని దట్టమైన పొగ



మంచు దుప్పటిలా కమ్మేసింది. పరకాల పట్టణంతో పాటు చుట్టుపక్కల పలు గ్రామాల్లో దట్టమైన పొగ మంచు అలుముకుంది. పొగమంచు కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు . ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక హెడ్ లైట్లు వేసుకుని నెమ్మదిగా రాకపోకలు సాగించారు. నడికూడ, శాయంపేట తో పాటు ఇతర మండలాల్లో రోడ్లు కనిపించలేనంత పొగ మంచు ఆవరించింది. వాహనాలకు లైట్లు వేసుకొని వెళ్లినా ఎదుటివారు కనిపించే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బంది పడ్డారు.

# అర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల జనవరి 24 (ప్రభాత వార్త )

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు. గురువారం పరకాల పురపాలక సంఘం పరిధిలోని 9,10, 11,21 వార్డులకు మాదారం కాలనీ ప్రాథమిక పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలనలో కౌన్సిలర్లు, అధికారుల తో కలిసి హాజరై చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.13 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా పథకం లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం అని తెలిపారు.ప్రభుత్వం పథకాలు అమలు నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందకూడదు అని ప్రజలకు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు రానివారు మరల దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న తర్వాత వాటిని పరిశీలించి అర్హులైన వారికి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా చూడాలని చైర్మన్ అధికారులకు సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఆరు గ్యారెంటీ ల అమలు చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అర్హులైన అందరికీ సంక్షేమ అందించాలని లక్ష్యంతో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి సిలిండర్ గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని మిగిలిన వాటికి వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సుష్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని, లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న అపోహలను నమ్మవద్దని అన్నారు.గతంలో ఇచ్చిన దరఖాస్తులను పరిగణ ల్లోకి తీసుకొని తొలి జాబితాలు ప్రకటించడం జరుగుతుందని, పూర్తి పరిశీలన అనంతరమే తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ఇప్పుడే కాకుండా ఏప్పటికైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఆయా పథకాలకు అర్హత ఉన్న లబ్ధిదారులను కచ్చితంగా గుర్తించి అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు రాని పక్షంలో అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రతిరోజు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నాయని, పలు పథకాలను లబ్ధి పొందని అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు ఆర్ పి జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణ చారి,పసుల లావణ్య రమేష్, పోరండ్ల సంతోష్, సిఐ క్రాంతి కుమార్, తాసిల్దార్ భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్, ఆర్ ఓ రఘు, ఏఈఓ శైలజ, మెప్మా ఏడిఎంసి సతీష్, జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# నాటు సారా స్వాధీనం

పరకాల జనవరి 24 (ప్రభాత వార్త )

అక్రమంగా తరలిస్తున్న నాటు సారాను శుక్రవారం ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు పరకాల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం జాను పాక లో ఎక్సైజ్ సీఐ తాతాజీ ఆధ్వర్యంలో రూట్ వాచ్ నిర్వహించి గుడుంబా రవాణా చేస్తున్న పైడిపల్లి కి చెందిన సింగారం జనార్దన్ ను అరెస్ట్ చేసి అతని వద్దనుండి 10 లీటర్ల గుడుంబా, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని, జాన్ పాక లో నిర్వహించిన దాడి లో బానోత్ స్వప్న ను అరెస్ట్ చేసి ఆమె వద్ద నుండి 10 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీ కి నిల్వ ఉంచిన 200 లీటర్ల చక్కర పానకం ను ధ్వంసం చేసినట్లు సీఐ తాతాజీ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా నాటు సారా తయారు చేస్తే లేదా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా కేసులు నమోదైన వ్యక్తులు నాటు సారా తయారు చేస్తే ఆ వ్యక్తులపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు. నాటు సారాయి తయారు రవాణా అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిస్తే మాకు సమాచారం అందించి నాటు సారాయి అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ దాడుల్లో జ్యోతి, పద్మ,సిబ్బంది లక్ష్మణ చారి, శ్రీనివాస్, సమ్మయ్య, విజయ్ కుమార్, రవి ప్రసాద్ లు పాల్గొన్నారు.



# బి.సి ల ప్రత్యేక రాజకీయ పార్టీ రావాలి

### బి.సి ల రాజకీయ చైతన్యంకై గ్రామాలకు తరలాలి

### స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్ల గెలుపుకై బి.సి ఇంటలెక్చువల్ ఫోరం కృషి

### బి.సి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు

జనవరి 24, ప్రభాతవార్త బాలసముద్రం :

బి.సి సమాజ విముక్తి కోసం రాజ్యాధికారం అవసరమని, రాజకీయ చైతన్యం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని బి.సి ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపక చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి. చిరంజీవులు అన్నారు. భారత రత్న జననాయక్ కర్పూరి ఠాకూర్ 102 వ జయంతి సందర్భంగా "స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి ల పాత్ర" అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్ లో బి.సి ఇంటెలెక్చువల్ ఫోరం రాష్ట్ర నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్ అధ్యక్షతన శుక్రవారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి చిరంజీవులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కోసం ఉద్యమిస్తున్న బి.సి లు దోపిడీ అదిపత్య కులాల రాజకీయ పార్టీలను వీడాలని పిలుపునిచ్చారు. బి.సి ల ఓట్లు బి.సి లు వేసుకోవాలని పిలుపునిస్తున్న ఉద్యమకారులు, మేధావులు కలిసి బి.సి నాయకత్వంలో ప్రత్యేక పార్టీ తీసుకురావాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటినంకా కూడా బి.సి జనగణన కోసం పోరాటాలు చేయడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో కుల జనగణన జరిపి స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారని ఆ హామీ అమలయ్యే వరకు పోరాటం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల్లో బి.సి అభ్యర్థుల విజయం కోసం బి.సి ఇంటలెక్టువల్ ఫోరం నాయకులు చైతన్య సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లను బి.సి లు గెలవడమే లక్ష్యంగా బి.సి ఇంటలెక్టువల్ ఫోరం కృషి చేస్తుందని అన్నారు. పల్లెలో గెలిస్తేనే డిల్లీనీ గెలవచ్చని అప్పుడే రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ బి.సి శక్తిని రాజకీయ శక్తిగా మార్చినప్పుడే రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. బి.సి చైతన్యం కోసం ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ముందు తెలంగాణలో 400 కిలోమీటర్ల పాద యాత్ర చేశామని, ప్రజలను చైతన్యం చేసి ఐక్యత చేయడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతున్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ బహుజన రాజ్యా వచ్చే వరకు విశ్రమించదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ కన్వీనర్ గొల్లపెల్లి వీరస్వామి మాట్లాడుతూ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన కర్పూరి ఠాకూర్ చాలా సాధారణమైన జీవనం గడిపాడని, తన జీవితమంతా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, కార్పూరి ఠాకూర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం బి.సి సమాజం ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి స్వాగత వచనాలు డాక్టర్ కొంగ వీరాస్వామి పలుకగా ప్రొఫెసర్లు కూరపాటి వెంకటనారాయణ, దినేష్, విజయ్ బాబు, దిగంబర్ రావు, మాజీ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, డాక్టర్ కొలిపాక శ్రీలత, డాక్టర్ సాయిని స్వప్నిల్, న్యాయవాదులు రాచకొండ ప్రవీణ్ కుమార్, ఎగ్గడి సుందర్ రామ్, రామనాథం, వివేకానంద, వివిధ సంఘాల నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తాడిశెట్టి క్రాంతీకుమార్, గొల్లపెల్లి వీరాస్వామి, రజనీ కుమార్, తిరునగరి శేషు, చందా మల్లయ్య, కటకం నరింగరావు, పి అశోక్, చామకూర రాజు, అవ్వారు వేణు, కొమరయ్య యాదవ్, సి హెచ్ రాములు, వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు.



## వెయ్యి గొంతుల భారీ కళ ప్రదర్శనను విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త*

ఫిబ్రవరి 7వ తేదిన హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల భారీ కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల ప్రతాప్‌మాదిగ అన్నారు. శుక్రవారం నందిగామ,



రేలకుంట గ్రామాలలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం కొరకు సన్నాహక సమావేశం అడ్డ రాజు మాదిగ, గదర్ల యాకుబ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాన్య మందకృష్ణ మాదగ ఏబీసీడీ వర్గీకరణ కొరకు తన జీవితాన్ని త్యాం చేస్తారని అందువ్లనే ఆగస్టు 1వ తేదిన సుప్రీం కోర్టు తీర్పు మనకు అనుకూలంగా వచ్చిందని అన్నారు. తీర్పు వచ్చిన రోజున నిండు అసెంబ్లీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారతదేశంలో మన తెలంగాణ రాష్ట్రం మొదటగా అమలు చేస్తామని ప్రకటించారు. కాని నేటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం న్యాయమైన డిమాండ్ కాబట్టి దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మా కులం తప్ప 58 ఎస్సీ ఉప కులాలు సంపన్న వర్గాలు మద్దతుగా నిలుస్తున్నయని అన్నారు. ఈ సమావేశంలో మాదిగ లాయరు ఫెడరేషన్ జిల్లా ఉపాధ్య క్షుడు, మాజీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఎంఆర్‌పిఎస్ ఉపాధ్యక్షుడు బొట్ల పవన్‌మాదిగ, మాజీ ఎంఆర్‌పిఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామిమాదిగ, డప్పు కళాకారులు నల్లబెల్లి మేఘం, గంగారపు వినయ్‌మాదిగ, రేలకుంట మాదిగ జాతి ముద్దుబిడ్డలు, నందిగామ మాదిగ జాతి ముద్దుబిడ్డలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్‌ను కల్పించాలి

*నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త*

వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్



కోరారు. మండల కేంద్రంలోని ఎంపిడివో నరసింహమూర్తికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల సోదరీ సోదరీమణులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో జీవోఎం ఎస్‌నెంబర్ 25 ప్రకారం పురుషలింగం బేదం లేకుండా వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ను కల్పాంచి అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండారపు రమేష్, గువ్వ రఘువర్ధన్, జన్ను రాజయ్య, మామిళ్ల రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

*జనగామ కల్చరల్, జనవరి 24 ప్రభాతవార్త :*

జనగామ జిల్లానాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక యశ్వంతాపూర్ ఎల్లమ్మగుడి వద్ద జనగామపట్టణ నాయిబ్రాహ్మణ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎలకంటి వెంకటేష్, ప్రధానకార్యదర్శి గజ్వేల్లి గణపతి, కోశాధికారి దాచేపల్లి కృష్ణ, గౌరవఅధ్యక్షులు కడింగుల రామచందర్, ఉపాధ్యక్షులుగా కడింగుల సంజీవ్, కడింగుల భాస్కర్, కడింగులశంకర్, కొడపాక భాస్కర్, రామ్‌దయాకర్, కొత్తపల్లి కరుణాకర్ సమక్షంలో ఎన్నికలు జరిగాయి.

## ఎమ్మెల్యే కడియంకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

*చిల్పూర్, జనవరి 24 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో గ్రామకాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మనోజ్‌రెడ్డి ఎమ్మెల్యే కడియంకు క్షమాపణ చేప్పాలని డిమాండ్‌చేశారు. గ్రామ అభివృద్ధిని అడ్డుకునే



ప్రయత్నంలో భాగంగానే చిన్న పెద్ద తేడా లేకుండా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మనోజ్‌రెడ్డి మరొక్కసారి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎమ్మెలే కడియం శ్రీహరి నాయకత్వంలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అనుకుంటే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, శ్రీపతిపల్లి గ్రామం పేరు చెప్పితే చీ అనేలా చేస్తున్నారని, ఇకనుండి సహించేది లేదని, ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని లేదంటే గ్రామ ప్రజలందరం కలిసి తరిమే పరిస్థితి వస్తది అంటూ గ్రామ ప్రజలందరూ విలేకర్ల సమావేశంలో హెచ్చరించారు. ఈ సమావేశంలోగ్రామశాఖ అధ్యక్షులు పోలవేణి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, బైరిసత్యనారాయణ, దున్నపోతుల వెంకటయ్య, మండలకాంగ్రెస్ నాయకులు రంగు రమేష్, మోతె మహేష్, కొయ్యడ రాందాస్, పల్లపుయాదగిరి, నాగపూరిచంద్రయ్య, పిట్టల బాలయ్య, మోతె ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

*తరిగొప్పుల, జనవరి 24 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంతో సోలిపురం, వాచ్యతండా గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా సోలిపురం వాచ్యతండా గ్రామసభలలో చెదురు ముదురు రసాభాస నెలకొంది. ప్రజాపాలనలో సంక్షేమపథకాలు అనర్హులకు ఎంపిక చేయటం ఏమిటని ప్రజలు ప్రశ్నించారు. ఈసందర్భంగా మండలకేంద్రం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మార్వో నాగేశ్వరచారి మాట్లాడుతూ రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఆహార భద్రతకార్డులు, ఇందిరమ్మఇల్లు పథకాల జాబితాలో పేర్లులేని వారు ఆందోళనకు గురికావద్దని, ఇది నిరంతర ప్రక్రియ, ప్రభుత్వసంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని, పేర్లు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ మాలతి, ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, వివిధశాఖల అధికారులు, అంగన్వాడి, ఆశవర్కర్లు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

*రఘునాథపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :*

లయన్స్‌క్లబ్ ఆఫ్‌రఘునాథపల్లి స్టేషన్ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి



జోనల్ చైర్మన్ లయన్ కూరెల్లి ఉపేందర్ హాజరైనారు. ఎస్‌టీ కోర్డినేటర్ లయన్ రేవూరి రమణరెడ్డి సహకారంతో రఘునాథపల్లి ఉన్నత పాఠశా లలోని పదవ తరగతి, తొమ్మిదవ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కరీంకొండ ప్రదీప్, కోశాధికారి కోళ్లరాజు గౌడ్, పూర్వపు అధ్యక్షులు పండిశంకర్ రెడ్డి, మంచోజు లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ తనిఖీచేసిన డీసీపీ

*చిల్పూర్, జనవరి 24 ప్రభాతవార్త :*

చీల్పూర్ మండలంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం జనగామ



వెస్ట్‌జోన్ డీసీపీ రనాజమహేంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైళ్లను తనిఖీచేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. వంద డయల్‌కు తప్పకుండా స్పందించి ప్రజలతో ఫ్రెండ్లీపోలీస్‌గా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సిరిపురం నవీన్‌కుమార్, రిసెప్షన్ ఆఫీసర్ రమాదేవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

### -సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

*జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :*

నేషనల్ గర్ల్స్‌చైల్డ్ డే సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలికలరైట్స్ గురించి న్యాయ విజ్ఞాన సదస్సును జనగామ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్‌సివిల్ జడ్జ్ శ్రీ సి.విక్రమ్ మాట్లాడుతూ బాలికలు గొంతెత్తి వారి రైట్స్‌కోసం పోరాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. 18 సంవత్సరాలలోపు ఉన్నవారు చాలా తెలివిగా సమస్యలు వస్తే తప్పించుకునే విధంగా ఉండాలని, బయట వారిని త్వరగా నమ్మవద్దు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన అన్నిపథకాలను, చట్టాలను రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ఉపయోగించుకుంటూ అభివృద్ధి చెందాలన్నారు. ఇప్పుడున్న సమాజంలో బాలికలు చాలా కష్టపడి చదువుతున్నారని, ఉద్యోగాలు కూడా సంపాదిస్తున్నారు .ఉపాధిఅవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. బాగా కష్టపడి చదవండి అన్నారు అలాగే కష్టపడి చదవాలి అంటే పోషక పదార్థాలు బాగా తినాలి సరియైన టైంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలి, ఆటలు ఎక్కువ ఆడాలి దాని ద్వారా జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. చివరిగా మీకు ఏదైనా సమస్యవస్తే జిల్లా న్యాయ సేవధికారి సంస్థకు తెలియజేయండి, కాగితంపై సమస్య రాస్తే చాలు చర్య తీసుకుంటామన్నారు. మీపేరు ఎక్కడ బయటపడదు ధైర్యంగా మీ సమస్యలు చెప్పుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సునంద, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్ ఎం.రవీంద్ర, పిఎల్‌వి బి.శేఖర్ పాల్గొన్నారు.

## కేయూ హాస్టల్ విద్యార్థులకు శుద్ధమైన తాగునీటీ సరఫరా

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 (ప్రభాతవార్త) :** కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు కోసం "శుద్ధమైన తాగు నీటి సరపరా" నిమిత్తం విశ్వవిద్యాలయ కామన్ మెస్, విశ్వవిద్యాలయ పద్మాక్షి మహిళా హాస్టల్ లలో ఏర్పాటు చేసిన యూనిట్‌లను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. కాకతీయ విశ్వవిద్యాలయం,



వరంగల్ బాలవికాస కేంద్రం సంయుక్త అధ్వర్యంలో ఈ వసతి ఏర్పాటు చేశారు. దీనికోసం కాకతీయ విశ్వవిద్యాలయం, బాలవికాస చెరో 5లక్షలచొప్పున రూ.10లక్షలతో ఈ ఏర్పాటు చేశారు. ఈయూనిట్‌లు గంటకు 1000 లీటర్ల శుభ్రమైన నీటి సరపరా, 4,000 లీటర్ల నిల్వసామర్థం ఉన్నట్లు, క్యాంపస్ మరొక 5యూనిట్ లు వివిధ ప్రదేశాలల్లో ప్రారంభించనున్నారు, ట్యాంక్‌ల ద్వార సప్లై చేసే పనిభారం, సమయం, ఇతర విషయాలు తగ్గనున్నాయి, ఒకే సారి 8మంది వాటర్ సౌకర్యాన్ని వాడుకోవచ్చు. ఈ సౌకర్యల కల్పన ద్వార కాంపస్‌లో శుద్ధమైన తాగునీటి కొరత తగ్గనున్నది. దీనికి రెండు సంవత్సరాల నిర్వహణ వ్యయాన్ని బాలవికాస భరిస్తుంది. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పాలకమండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ సుకుమారి, డాక్టర్ ఎం.నవీన్, పుల్లూరి సుధాకర్, అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్, మధు, గోపాల్ వసతి గృహ సంయుక్త సంచాలకులు, హాస్టల్ సిబ్బంది, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ జీవితంపై కృత్రిమ మేధా ప్రభావం..

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 (ప్రభాతవార్త) :** కృత్రిమమేధా మానవ జీవితంపై విస్తృత ప్రభావం చూపెడుతుంది" అని విశ్రాంత గణిత శాస్త్రవిభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.ఎస్.వి.ఎన్.శర్మ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్)




అధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ అధ్యక్షతన నిర్వహించిన "అంతర్జాతీయ విద్యాదినోత్సవం" లో ప్రధానవక్తగా విచేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మానవ ఆలోచన విధానం, సృజనపై విస్తృత ప్రభావం ఉంటుందన్నారు. ఔషధ, వైద్యపరంగా మంచిఫలితాలను పొందవచ్చు అన్నారు, కృత్రిమా మేధావిస్తృతితో మనం బయపడవలసిన అవసరం లేదని, ఇతర టూల్స్‌లాగానే దీనిని కుడా మన జీవన విధానంలో వాడుకోవచ్చున్నారు. మానవ సంబంధాలను బలోపేతం చేయాలన్నారు. ఆధారపడే విధానం నుంచి బయటపడాలన్నారు. శాస్త్ర సాంకేతికలో వస్తున్నా మార్పులను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్, ప్రసన్నరాణి, భాగ్య, పాల్గొన్నారు.

## కేయూలో ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో శ్రమదానం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 (ప్రభాతవార్త) :** కాకతీయ విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ, వ్యాయమ కళాశాల జాతీయ సేవాపథకం వాలంటీర్‌లు అధ్వర్యంలో శ్రమదానం చేపట్టారు. విశ్వవిద్యాలయ మొదటి గేటునుంచి, ప్రిన్సిపాల్ కార్యాలయం, డీన్ ఆఫీస్, వి.సి. రెసిడెన్స్ ఉనట్టు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఈసం నారాయణ, ప్రోగ్రాంఆఫీసర్‌లు డాక్టర్ టి. రాధిక, డాక్టర్ కుమారస్వామి, వాలంటీర్‌లను అభినందించారు.




## రాజనీతి శాస్త్ర విభాగానికి ఆచార్య వీరన్న ఆర్థికసహాయం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 (ప్రభాతవార్త) :** కాకతీయ యూనివర్సిటీ రాజనీతిశాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.వీరన్న గతంలో జరిగిన అలుమిని మీటింగ్లో ఇచ్చిన హామీమేరకు




శుక్రవారం హాల్‌అభివృద్ధి కోసం 50వేల రూపాయల చెక్కును డిపార్ట్మెంట్కు స్వయంగా వచ్చి అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా డిపార్ట్మెంట్ అభివృద్ధి కోసం నావంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆచార్య వీరన్నకు రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంకినేని వెంకట్ డాక్టర్ గద్దం కృష్ణ డా.వడ్లకొండ సత్యనారాయణ, డా.వాడపల్లి నాగరాజు రీసెర్చ్ స్కాలర్స్ కల్లేపల్లి ప్రశాంత్, గుండు సురేష్, ప్రసాద్, అటెండర్ రాజు, రవి క్లర్క్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్స్ డే సందర్భంగా మండల స్థాయి వ్యాస రచన ఉపన్యాస పోటీలు

**జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):** జమ్మికుంట పట్టణంలోని ఎంఆర్‌సి భవనంలో శుక్రవారం ఓటర్స్ డే సందర్భంగా మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో డెమోక్రసీ అండ్ ఓటర్స్ పార్టిసిపేషన్ (ప్రజాస్వామ్యం ఓటరు భాగస్వామ్యం) అను అంశంపై వ్యాసరచన పోటీలలో మాచనపల్లి యుపిఎస్ పాఠశాల విద్యార్థి అప్పని సృజన్ వర్మ ప్రథమ స్థానం, జడ్పీహెచ్ఎస్ వావిలాల పాఠశాల విద్యార్థి జస్వంత్ ద్వితీయ స్థానం, అలాగే ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానం ప్రభాశృతి, కేజీబీవీ జమ్మికుంట ద్వితీయ స్థానం ప్రజ్వల్, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ జమ్మికుంట విద్యార్థికి రావడం జరిగింది. ప్రథమ స్థానం వచ్చిన ఇద్దరు విద్యార్థులు 25వ తేదీ వోటర్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు తీసుకుంటారని జమ్మికుంట మండల విద్యాధికారి వేముగంటి హేమలత తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ఎంఈఓ హేమలత మచనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిడ్డి వనమాల, పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గ సభ్యులను ఆత్మీయంగా సన్మానించిన చల్మెడ

**వేములవాడ టౌన్, (ప్రభాత వార్త):** వేములవాడ మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పదవి కాలం ఈ నెల 26న ముగింపు కావాడంతో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు వేములవాడ పురపాలక సభ్యులందరిని శాలువాతో సన్మానించి సత్కరించారు.



## గ్రామసభను సందర్శించిన డీసీపీ

**చిల్పూర్, జనవరి 24 (ప్రభాతవార్త) :** చిల్పూరు మండలంలో తీగలతండా గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ ప్రజాపాలనలో జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ



రాజమహేంద్రనాయక్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలతో డీసీపీ మాట్లాడి ఎవరూ ఇబ్బందులకు గురికావద్దని, గొడవలకు వెళ్లవద్దని వారికి సూచించారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి, కమిటీ సభ్యులను ఎలాంటి డౌట్ ఉన్నా అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రజలు ఓపికతో ఉంటే మనకు అన్ని అందుబాటులో ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపీఓ మధుసూదన్‌చారి, పోలీసు సిబ్బంది, గ్రామసభ్యులు పాల్గొన్నారు.

## నేడే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణాస్వీకారోత్సవం

### -- ముఖ్య అతిధిగా వొడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):** దక్షిణ భారతదేశంలోనే రెండవ వ్యవసాయ మోడల్ మార్కెట్ గా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నూతన పాలకవర్గం కొలువుతీరనుంది.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు మాసాల క్రితమే ఈ మార్కెట్ పాలకవర్గాన్ని ప్రకటించినప్పటికి కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. కాలయాపన జరుగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. మార్కెట్ అధ్యక్షుడిగా పుల్లూరు స్వప్న, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గా ఎర్రం సతీష్ రెడ్డి తో పాటు మరో 10 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా, డివిజన్, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర ఉన్నత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హజరు కానున్నారు. జమ్మికుంట మార్కెట్ కమిటి ప్రమాణస్వీకారోత్సవంతో జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్ మార్కెట్ కమిటి పాలకవర్గాలు వొడితల ప్రణవ్ మార్క్‌తో అధికార పగ్గాలు చేపట్టాయి.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):** జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు, జమ్మికుంట పట్టణ పరిధిలోని 86 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో భీమేష్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**-- జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం...**

జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం ఈ నెల 26 తో ముగుస్తుండడంతో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పాలకవర్గ సభ్యులు, మున్సిపాలిటీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.